# యాకోబు పత్రిక

రెండవ పాఠము

## రెండు జ్ఞాన మార్గములు

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# విషయ సూచిక


ఉపోద్ఘాతం ........................................ 1

విశ్లేషణ జ్ఞానము ........................................ 2

**అవసరత** ........................................ **2**

శోధనల సవాలు ........................................ 3

నానా విధములైన శోధనలు ........................................ 4

**మార్గదర్శకత్వము** ........................................ **6**

పరీక్ష ........................................ 6

ఓర్పు ........................................ 7

సంపూర్ణత ........................................ 8

ప్రతిఫలం ........................................ 9

**విశ్వాసము** ........................................ **11**

ఆచరణాత్మక జ్ఞానము ........................................ 13

**అవసరత** ........................................ **14**

భూసంబంధమైన జ్ఞానము ........................................ 15

పరసంబంధమైన జ్ఞానము ........................................ 17

**మార్గదర్శకత్వము** ........................................ **18**

దేవుని ధర్మశాస్త్రము యొక్క ప్రమాణము ........................................ 19

దేవుని ధర్మశాస్త్రము యొక్క ప్రాధాన్యతలు ........................................ 22

**విశ్వాసము** ........................................ **24**

విశ్వాసము మరియు క్రియలు ........................................ 24

విశ్వాసము మరియు నీతి ........................................ 25

ముగింపు ........................................ 28





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# యాకోబు పత్రిక

రెండవ పాఠము

రెండు జ్ఞాన మార్గములు

## ఉపోద్ఘాతం

మనమంతా ఏదో ఒక సమయములో సందిగ్ధతను మరియు నిరాశను కలిగించు కఠినమైన పరిస్థితులను ఎదుర్కొనియుంటాము. అట్టి పరిస్థితులలో మన జీవితములో జరుగుతున్న విషయములను అర్థము చేసుకొని మనకు ఆచరణాత్మక సలహాను ఇచ్చు ఒక స్నేహితుడు ఉంటె బాగుంటుంది అని మనము చాలాసార్లు ఆశించియుంటాము. అట్టి స్నేహితుడు మనలో ఆనందమును కలిగించు జ్ఞానమునకు మూలమైయున్నాడు.

అనేక విధాలుగా, క్రొత్త నిబంధనలోని యాకోబు పత్రికను మొదటిగా పొందుకున్న ఆదిమ క్రైస్తవుల విషయములో కూడా ఇదే జరిగింది. వారిలో అనేక మందిని సందిగ్ధతలోను, నిరాశతోను నింపిన అనేక కఠినమైన పరిస్థితులను వారు ఎదుర్కొన్నారు. మరియు వారికి జ్ఞానమును ఇచ్చుటకు యాకోబు వ్రాశాడు. వారు ఎదుర్కొనుచున్న పరిస్థితుల కొరకు దేవుడు కలిగియుండిన *మంచి* ఉద్దేశ్యములను వారికి జ్ఞాపకము చేయుటకు అతడు వ్రాశాడు. వారు అనుసరించవలసియుండిన ఆధారయోగ్యమైన మార్గదర్శకమును దేవుడు అందించాడని అతడు వారికి తెలిపాడు. వారు దేవుని జ్ఞానమును హత్తుకుంటే, వారు గొప్ప ఆనందమును అనుభవిస్తారని అతడు వారికి నిశ్చయతను ఇచ్చాడు.

*యాకోబు పత్రికను* గూర్చిన మన పాఠ్య క్రమములో ఇది రెండవ పాఠం, మరియు ఇది యాకోబు పత్రికలోని ఒక ప్రాముఖ్యమైన మరియు ఐక్యపరచు అంశము మీద దృష్టిపెడుతుంది. ఈ పాఠమునకు "రెండు జ్ఞాన మార్గములు" అను శీర్షికనిచ్చాము, ఎందుకంటే ఆదిమ సంఘమునకు దేవుడిచ్చిన రెండు రకముల జ్ఞానమును ఈ పుస్తకము ఎలా వర్ణిస్తుందో మనము చూడబోవుచున్నాము. మరియు, నేటి క్రీస్తు అనుచరులముగా అది మనకు వీటిని పోలిన మార్గదర్శకాలను ఎలా అందిస్తుందో చూద్దాము.

మన మునుపటి పాఠంలో, యాకోబు పత్రిక యొక్క నిర్మాణము మరియు విషయములు రెండూ మొదటి శతాబ్దములోని సుపరిచితమైన యూదుల జ్ఞాన సాహిత్యమును ప్రతిబింబిస్తాయని మనము చూశాము. మరియు పత్రిక యొక్క వాస్తవిక ఉద్దేశ్యమును మనము ఈ విధంగా క్రోడీకరించాము:

> వారు తమ శోధనల మధ్య మహానందమును అనుభవించుటకుగాను జ్ఞానమును వెదకమని యాకోబు తన శ్రోతలకు పిలుపునిచ్చాడు.

వాస్తవానికి యాకోబు "జ్ఞానము" — గ్రీకు భాషలో *సోఫియ* (σοφία) — మరియు "జ్ఞాని" — గ్రీకు భాషలో *సోఫోస్* (σοφός) — అను పదములను తన పత్రికలో కేవలం రెండు భాగములలో మాత్రమే ఉపయోగించాడు. ఈ పదములను మనము 1:2-18 మరియు 3:13-18లో చూడవచ్చు. ఈ వాక్యభాగములు విశేషముగా ప్రాముఖ్యమైయున్నవి ఎందుకంటే, ఈ రెండు తన శ్రోతలు అనుసరించాలని యాకోబు పిలుపునిచ్చిన రెండు జ్ఞాన మార్గములను గూర్చి ప్రస్తావిస్తాయి.

ఇప్పుడు, యాకోబు పత్రికలోని జ్ఞానమును గూర్చి కొంతమంది ఆలోచన చేసినప్పుడు, వారు భూసంబంధమైన జ్ఞానము మరియు పరసంబంధమైన జ్ఞానము మధ్య యాకోబు చూపిన వ్యత్యాసమును



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

గూర్చి ఆలోచన చేస్తారు. మరియు ఈ పాఠంలో తరువాత మనము ఈ రెండు రకముల జ్ఞానమును గూర్చి చూద్దాము. అయితే మన ఉద్దేశ్యముల కొరకు, యూదుల జ్ఞాన సంప్రదాయములలో సాధారణంగా వ్యత్యాసము చూపబడు రెండు ముఖ్యమైన జ్ఞాన మార్గముల మేదేహ మనము దృష్టిపెడదాము. మొదటి దానిని మనము "విశ్లేషణ జ్ఞానము" అని పిలుద్దాము మరియు రెండవదానిని "ఆచరణాత్మక జ్ఞానము" అని పిలుద్దాము.

విశ్లేషణ జ్ఞానము యోబు మరియు ప్రసంగి గ్రంథములో స్పష్టముగా కనిపిస్తుంది. ఈ పుస్తకములు శోధనలు మరియు సమస్యల వెనుక ఉన్న దేవుని ఉద్దేశ్యములలోని మెళకువలను వెదకుతాయి. మరొక వైపు ఆచరణాత్మక జ్ఞానము సామెతలు గ్రంథములో అధికంగా కనిపిస్తుంది. ఈ పుస్తకము ప్రాథమికముగా అనుదిన జీవితము కొరకు సలహాను మరియు మార్గదర్శకమును ఇచ్చుటకు అంకితం చేయబడింది.

యాకోబు పత్రికలో కనిపించు ఈ రెండు జ్ఞాన మార్గములను మనము విశదీకరించుచుండగా, ముందుగా మనము విశ్లేషణ జ్ఞాన మార్గమును చూద్దాము. రెండవదిగా, ఆచరణాత్మక జ్ఞాన మార్గమును చూద్దాము. విశ్లేషణ జ్ఞానమునకు మీద యాకోబు పెట్టిన దృష్టిని చూస్తూ ఆరంభిద్దాము.

## విశ్లేషణ జ్ఞానము

మనకు అర్థమైనది అని అనుకొని, తరువాత పొరపాటు పడిన పరిస్థితులను మనమంతా ఎదుర్కొని ఉంటాము. చాలా సార్లు ఏమి జరుగుతుందో తెలుసుకొనుటకు మనము కనిపించువాటిని మాత్రమే చూడక, మరొకసారి జాగ్రత్తగా పరిశీలించవలసియుంటుంది. అనేక విధాలుగా, యాకోబు తన పుస్తకము యొక్క ముఖ్య భాగమును ఈ విధంగానే ఆరంభించాడు. వారి జీవితములలో ఏమి జరుగుతుందో తెలుసుకొనుటకుగాను నిరుత్సాహపరచు పరిస్థితుల యొక్క ప్రత్యక్షతలను మించి చూడమని అతడు తన శ్రోతలకు పిలుపునిచ్చాడు.

యాకోబు ఇట్టి విశ్లేషణ జ్ఞానముతో ఎలా వ్యవహరించాడో మూడు మార్గములలో చూద్దాము. మొదటిగా, అతని శ్రోతల యొక్క అవసరతను చూద్దాము. రెండవదిగా, యాకోబు వారికి ఇచ్చిన మార్గదర్శకత్వమును చూద్దాము. మరియు మూడవదిగా, విశ్లేషణ జ్ఞానము మరియు విశ్వాసము మధ్య ఉన్న అనుబంధమును మనము చూద్దాము. ముందుగా యాకోబు యొక్క శ్రోతలు కలిగియుండిన విశ్లేషణ జ్ఞానము యొక్క అవసరతను చూద్దాము.

### అవసరత

మన మునుపటి పాఠంలో, ఈ పత్రిక యొక్క వాస్తవిక శ్రోతలు ప్రధానముగా యూదా క్రైస్తవులైయున్నారని మనము నేర్చుకున్నాము. వారు స్తెఫను హతసాక్షి అయిన తరువాత కలిగిన హింస తరువాత యెరూషలేములో నుండి చెదరిపోయియుండవచ్చు. మరియు వారు చెదరిపోయిన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేశములలో వారు ఎదుర్కొనిన తీవ్రమైన శోధనల వలన అనుభవించిన నిరాశ మరియు సందిగ్ధత మధ్య వారికి సహాయము అవసరమైయుండెను అని యాకోబు వ్రాసిన మాటలలో స్పష్టమవుతుంది.

యాకోబు 1:2లో, యాకోబు ఆలోచనలు ఈ అవసరతలతో నిండిపోయాయని మనము చూడవచ్చు. పత్రిక యొక్క పరిచయ వచనము తరువాత వెంటనే అతడు ఈ మాటలను వ్రాస్తున్నాడు:

> నా సహోదరులారా, ... మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి (యాకోబు 1:2, 3).

యాకోబు శ్రోతల యొక్క అవసరతను అర్థము చేసుకొనుటకు, ఈ వాక్య భాగములోని రెండు కోణములను పరిశీలన చేయుట సహాయకరముగా ఉంటుంది. మొదటిగా, శోధనల సవాలును పరిశీలన చేద్దాము. మరియు రెండవదిగా, యాకోబు శ్రోతలు ఎదుర్కొనిన నానావిధములైన శోధనలను చూద్దాము. శోధనల సవాలుతో ఆరంభిద్దాము.

## శోధనల సవాలు

*పెయిరాస్మోస్* (πειρασμός) అను గ్రీకు పదము యాకోబు 1:2లో "శోధనలు" అని అనువదించబడింది. ఈ పదమును "శ్రమ," "శోధన" మరియు "పరీక్ష" అని అనువదించవచ్చు. అదే విధముగా, దీని క్రియా రూపమైన *పెయిరాజో*ను (πειράζω) "శ్రమపెట్టుట," "శోధించుట" మరియు "పరీక్షించుట" అని అనువదించవచ్చు. ఈ అనువాదముల యొక్క మితిని గ్రహించుట ఈ పత్రికలోని వాస్తవిక శ్రోతలు ఎదుర్కొన్న పరిస్థితులను అర్థము చేసుకొనుటలో మనకు సహాయం చేస్తుంది. ప్రభావవంతముగా, వారు కఠినమైన *శ్రమలను* ఎదుర్కొన్నారు, మరియు ఈ శ్రమలు వారిని *పరీక్షించుట* కొరకు వారికి *శోధనలను* కలిగించాయి.

దురదృష్టకరంగా, నేటి క్రైస్తవులు శ్రమలను, శోధనలను మరియు పరీక్షలను భిన్నమైన ఆలోచనలుగా పరిగణిస్తారు కాబట్టి వారు యాకోబు మనస్సులో ఉన్న విషయముల యొక్క ప్రాముఖ్యతను అర్థము చేసుకోలేకపోతారు. అయితే, లేఖనము, ప్రత్యేకముగా యోబు వంటి జ్ఞాన సాహిత్యము ఈ ఆలోచనలను దేవుని ప్రజలు ఎదుర్కొను ప్రతి పరిస్థితిలోని పలు భాగములుగా పరిగణిస్తుంది.

కఠినమైన పరిస్థితులు కఠినమైనవి మరియు ఓర్పును కోరునవి కాబట్టి అవి శ్రమలైయున్నవి. అయితే అట్టి పరిస్థితులు నైతికముగా తటస్థమైనవి కావు. అవి సరికాని లేక పాపభరితమైన మార్గములలో స్పందించగల శోధనలైయున్నవి. మరియ కఠినమైన పరిస్థితులు దేవుడు పెట్టు పరీక్షలుగా కూడా ఉన్నాయి. వీటి ద్వారా దేవుడు మన హృదయముల యొక్క పరిస్థితిని పరీక్షిస్తాడు మరియు నిర్ధారిస్తాడు.

శోధనలలో నుండి పుట్టు అవసరతను మనస్సులో ఉంచుకొని, 1:2లో యాకోబు నానావిధములైన శోధనలను గూర్చి మాట్లాడతాడు అని కూడా మనము గుర్తించాలి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## నానా విధములైన శోధనలు

నానావిధములైన శోధనలను గూర్చి యాకోబు మాట్లాడినప్పుడు, ఆదిమ సంఘములోని పేద మరియు ధనిక విశ్వాసుల మధ్య కలిగిన ఘర్షణలు మరియు వివాదముల కారణంగా ఎదురైన సమస్యలను అతడు ఎత్తి చూపాడు.

ఒక వైపున, పేద విశ్వాసులు ఎదుర్కొన్న సవాళ్లను గూర్చి యాకోబు అనేక విషయములను వ్రాశాడు. అపొస్తలుల కార్యములు 2-6 అధ్యాయముల ప్రకారం, యెరూషలేములోని ఆదిమ సంఘములో అనేకమంది పేదలు ఉండేవారు. మరియు హింస కారణంగా యెరూషలేము నుండి చెదరిపోయిన విశ్వాసులకు యాకోబు వ్రాస్తున్నాడు కాబట్టి పేదల సంఖ్య అధికమైయుండవచ్చు.

1:9 మరియు 4:6లో, యాకోబు ఈ క్రైస్తవులను "దీనులని" లేక గ్రీకు భాషలో *టపెయినోస్* అని పిలచాడు. ఈ మాటకు "తక్కువ స్థాయికి చెందినవాడు" అని అర్థము. 2:2, 3, 5 మరియు 6లో, అతడు వారిని "దరిద్రులు" లేక గ్రీకు భాషలో *టోకోస్* (πτωχός) అని పిలిచాడు. ఈ మాటకు "ఆర్థికముగా బలహీనులు" అని అర్థము. 1:27లో అతడు "దిక్కులేని పిల్లలు మరియు విధవరాండ్రను" ప్రస్తావించాడు. ఈ గుంపులోని ప్రజలు తరచుగా పేదరికమును మరియు కష్టాలను ఎదుర్కొంటారు అని లేఖనములు గుర్తిస్తాయి. 2:2లో, దరిద్రులైన ఈ విశ్వాసులలో కొందరు "మురికి బట్టలు" ధరించుకొనిరి అని యాకోబు సూచించాడు. మరియు 2:15 ప్రకారం, వారిలో కనీసం కొందరు "దిగంబరులై ఆ నాటికి భోజనము లేక"యున్నారు.

> ఇక్కడ యాకోబు పేదలు లేక దరిద్రుల మీద ఎక్కువ ఉద్ఘాటనను పెడుతున్నాడు. యాకోబు ఆత్మయందు దీనులు లేక పేదలను గూర్చి మాట్లాడుతున్నాడు అని చెబుతూ విషయమును దారిమళ్లించుట సులభమే. అవును మన తగ్గింపు కలిగియుండాలని, ఆత్మయందు దీనులైయుండాలని అతడు ఖచ్చితముగా చెబుతున్నాడుగాని, అతడు భౌతికముగా దరిద్రులైనవారి యొక్క పరిస్థితులు మరియు అవసరతలను గూర్చి కూడా మాట్లాడుతున్నాడు. లూకా సువార్తలో వ్రాయబడిన ధన్య వచనములను పోలిన విధముగా, "పేదలైనవారు ధన్యులు." మరియు యాకోబు మాత్రం ఈ విషయము ద్వారా భౌతికముగాను, వస్తుపరముగాను పేదలైనవారిని గూర్చి మాట్లాడుతున్నాడు. సరే, వారు ఎందుకు ప్రత్యేకముగా దీవించబడతారు? అవును, రాజ్యము ఈ విధంగానే పని చేస్తుంది. బలహీనులను బలపరచుట మరియు బలవంతులను నిస్సహాయులను చేయుటయే దేవుని రాజ్యము. ఈ జీవితములో మీరు దీనిని చేయవచ్చు. మీరు ధనవంతులైతే, మీరు బలవంతులైతే, మీరు ఖ్యాతిగడించినవారైతే మీరు తగ్గింపు స్వభావం కలిగినవారిగా ఉండవచ్చు. తగ్గింపు స్వభావమును, పేదరికమును, మరియు ఆత్మయందు దీనులుగా ఉండుటను పెంపొందించుట యాకోబు యొక్క లక్ష్యమైయుండెను. అయితే నిజముగా పేదలైన వారిని గూర్చి కూడా ఇది అనేక విషయములను తెలియజేస్తుంది, మీ ధనము పరలోకమందు ఉన్నదని, మీ రాజ్యము పరలోకములో ఉన్నదని, మరియు మీ ప్రతిఫలము, అనగా మీ నిధులు స్వాభావికముగా పరలోకమందు ఉన్నాయని తెలియజేస్తుంది. కాబట్టి ఒక గొప్ప



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

**అంత్యదిన మార్పు రాబోతుంది, ఆ దినమందు బలహీనులు బలవంతులవుతారు — దేవుడు శేషమును సమకూర్చుతాడు, ఆయన బలహీనులను సమకూర్చుతాడు, మరియు వారిని తన రాజ్యమందు హెచ్చిస్తాడు — మరియు గర్విష్టుల బలము అణచబడుతుంది.**

— డా. థామస్ ఎల్. కీన్

సంఘములో దీనులు మరియు పేదలు ఎదుర్కొనుచుండిన అనేక సవాళ్లను గూర్చి యాకోబు ప్రస్తావించాడు. వీటిలో కొన్ని ఏమనగా, 1:9లో, వారిలో కొందరు స్వయమును తృణీకరించుకొనునట్లు శోధింపబడిరి అని అతడు చెబుతున్నాడు. నిత్య రక్షణ అను మహిమ కొరకు దేవునిచే యేర్పరచబడిన ప్రజలుగా వారు "తమ ఉన్నత స్థితియందు అతిశయించుట"లో విఫలమైయ్యారు. 3:9 ప్రకారం, వారి పరిస్థితుల కారణంగా వారు ప్రభువును స్తుతించుచునే, ఇతరులను శపించునట్లు శోధింపబడ్డారు. 3:14లో, కొందరు ఇతరుల పట్ల "సహింపనలవికాని మత్సరము"ను కలిగియుండి, "వివాదమును ఉంచుకొనినవారైతిరి" అని యాకోబు హెచ్చరించాడు. ఫలితంగా, సంఘములో "యుద్ధములు మరియు పోరాటముల" శోధనను గూర్చి 4:1లో అతడు మాట్లాడాడు. మరియు 5:7లో, ప్రభువు రాకడ కొరకు ఓపికతో వేచియుండమని చెబుతూ యాకోబు పేదలలో ఉన్న అసహనమును సవాలు చేశాడు.

మరొక వైపు, ధనికులైన విశ్వాసులు కూడా శోధనలను ఎదుర్కొన్నారు. అపొస్తలుల కార్యములు 2-6 అధ్యాయముల ప్రకారం, పేదలైన క్రీస్తులో తమ సహోదరి సహోదరుల యొక్క అవసరతలను తీర్చునంత ధనము కలిగినవారు యెరూషలేములోని ఆదిమ సంఘములో కనీసం కొంతమందైనా ఉన్నారు. మరియు స్పష్టముగా, వారు హింస కారణంగా చెదరిపోయినప్పటికీ, సంఘములో కొందరు అప్పటికీ ధనికులైనవారు ఉండిరి.

ఈ ధనికులైన విశ్వాసులను యాకోబు అనేక విధాలుగా వర్ణించాడు. 1:10, 2:6 మరియు 5:1లో యాకోబు వారిని "ధనవంతులు," లేక గ్రీకు భాషలో *ప్లొసియోస్* (πλούσιος) అని పిలిచాడు. సమాజములో ఉన్నత శ్రేణివారి కొరకు ఈ పదమును సామాన్యముగా ఉపయోగించేవారు. 2:6 ప్రకారం, వారి సామాజిక స్థితి ఎంత ఉన్నతమైనదంటే వారు ఇతరులను తరచుగా న్యాయస్థానములలోనికి ఈడ్చేవారు. వారు ధనమును సంపాదించునట్లు వ్యాపారము చేయుటకు ప్రయాణము చేసేవారని 4:13 తెలియజేస్తుంది. వారు తమ వస్త్రములు, వారి బంగారము మరియు వెండిని బట్టి అతిశయపడ్డారని 5:2-3 సూచిస్తుంది. మరియు 5:5లో, వారిలో కనీసం కొందరు "సుఖముగా జీవించి భోగాసక్తులైయుండిరి" అని వర్ణించబడింది.

ధనము వలన కూడా కొన్ని సవాళ్లు ఎదురవుతాయని యాకోబుకు తెలుసు. 1:10 ప్రకారం, పశ్చాత్తాపపడిన పాపులుగా వారు అనుభవించిన తగ్గింపు స్వభావమును మరచి ధనవంతులు తమ ధనమును బట్టి అతిశయపడునట్లు శోధింపబడ్డారు. వారి ధనము వారిని "ఇహలోకమాలిన్యము"తో కలుషితమగునట్లు శోధించింది అని 1:27 తెలియజేస్తుంది. న్యాయస్థానములో అబద్ధ సాక్ష్యము పలుకుట ద్వారా వారు దూషణ చేయునట్లు శోధింపబడిరి అని 2:7 సూచిస్తుంది. 2:16లో, వారు పేదల కొరకు ఏమి చేయుటకు సుముఖత చూపలేదని యాకోబు సెలవిచ్చాడు. 3:9 ప్రకారం, దేవుని స్తుతింతుము అని నటిస్తూనే వారు పేదలతో సహా ఇతరులను కూడా శపిస్తారు. వారు తమ హృదయములలో

"సహింపనలవికాని మత్సరమును" మరియు "వివాదము"ను కలిగియుండిరి అని 3:14లో మనము నేర్చుకుంటాము. 4:1 ప్రకారం వారి మధ్య యుద్ధములు మరియు పోరాటములు కూడా జరిగేవి. వారు దేవుని నుండి స్వతంత్రులైయున్నట్లు జీవించుటకు వారు శోధించబడిరి అని 4:13-16 చెబుతుంది. మరియు వారు ధనమును కూడబెట్టుకొనిరి అని 5:3 తెలియజేస్తుంది.

స్పష్టముగా, యాకోబు శ్రోతలలో ధనికులు మరియు పేదలు కూడా అనేక సవాళ్లను ఎదుర్కొన్నారు. మరియు యాకోబు తన పత్రికలో ఇచ్చిన జ్ఞానము ఈ రెండు గుంపులకు అవసరమైయుండెను.

విశ్లేషణ జ్ఞానము మీద యాకోబు పెట్టిన దృష్టి తన శ్రోతలు ఎదుర్కొన్న శోధనలలో నుండి వెలువడింది అని మనము చూశాము కాబట్టి, ఇప్పుడు రెండవ విషయమును మనము చూద్దాము: ఆ శోధనలకు యాకోబు ఏ విధంగా మార్గదర్శకత్వమును అందించాడు.

## మార్గదర్శకత్వము

క్రీస్తు అనుచరులముగా మన అనుదిన అనుభవములలో నుండే క్రైస్తవ వేదాంతశాస్త్రములోని అనేక కోణములను మనము అర్థము చేసుకోవచ్చు. కాని ఇతర క్రైస్తవ బోధనలు అంత సులువైనవి కావు. మన అనుభవముల తెర వెనుకకు వెళ్లి, దేవుని దాగియున్న ఉద్దేశ్యములను గూర్చి లోతైన అవగాహన పొందాలని మనము కోరినట్లయితే, మనకు మారదర్శకత్వము అవసరమైయున్నది. విశ్లేషణ జ్ఞానమును — మన జీవితములలోని శోధనలు మరియు శ్రమల వెనుక ఉన్న దేవుని ఉద్దేశ్యములను వివేచించు సామర్థ్యము — పొందుటలో మనకు సహాయము చేయుటకు యాకోబు మనకు లోతైన మెళకువలను ఇచ్చాడు. యాకోబు 1:3-4లో యాకోబు తన శ్రోతలు హత్తుకోవాలని ఆశించిన మెళకువలను అతడు వర్ణించిన విధానమును వినండి:

> మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి... మీరు సంపూర్ణులును, అనూనాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి (యాకోబు 1:2-4).

ఈ వాక్యభాగములో యాకోబు ఇచ్చిన మార్గదర్శకత్వమును అనేక విధాలుగా క్రోడీకరించవచ్చు, కాని మన ఉద్దేశ్యముల కొరకు మనము నాలుగు మూలకములను చూద్దాము. మొదటిగా, వారు ఎదుర్కొనుచుండిన కఠినమైన పరిస్థితుల వలన వారి విశ్వాసము పరీక్షించబడుతుంది అని యాకోబు చెప్పాడు.

### పరీక్ష

తన శ్రోతలు ఎదుర్కొనిన సవాళ్లను "మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష" అని వర్ణించినప్పుడు, అతడు *డోకిమియోన్* (δοκίμιον) అను గ్రీకు పదమును ఉపయోగించాడు. ఈ పదమునకు అర్థము, ఒక విషయము యొక్క యథార్థతను రుజువు చేయుటకు ఉపయోగించు "పరీక్ష" అయ్యున్నది. ఈ సందర్భములో, వారి విశ్వాసము యొక్క యథార్థతను రుజువుచేయుట యాకోబు యొక్క మనస్సులో ఉన్నది.

ఫలితంగా, వారి హృదయముల యొక్క నిజమైన పరిస్థితిని నిర్ధారించుట అతని శ్రోతలు ఎదుర్కొనిన శోధనల వెనుక ఉన్న దేవుని ఉద్దేశ్యము అయ్యున్నదని యాకోబు వర్ణించాడు. వారు ఎదుర్కొనిన "పరీక్ష" వారి విశ్వాసము యథార్థమైనదో లేదో నిర్ధారిస్తుంది. శోధనలలో దేవుని ఉద్దేశ్యమును గూర్చిన ఈ దృష్టికోణము యాకోబుకు క్రొత్త విషయము ఏమి కాదు. ఇది పాత మరియు క్రొత్త నిబంధనలలో అనేకసార్లు కనిపిస్తుంది. ఉదాహరణకు, ద్వితీ. 8:2లో, ఇశ్రాయేలు ప్రజలకు మోషే ఈ మాటలను సెలవిచ్చాడు:

> మరియు నీవు ఆయన ఆజ్ఞలను గైకొందువో లేదో నిన్ను శోధించి నీ హృదయములో నున్నది తెలుసుకొనుటకు నిన్ను అణచు నిమిత్తమును అరణ్యములో ఈ నలువది సంవత్సరములు నీ దేవుడైన యెహోవా నిన్ను నడిపించిన మార్గమంతటిని జ్ఞాపకము చేసికొనుము (ద్వితీ. 8:2).

ప్రజలందరి హృదయములతో సహా దేవునికి అన్ని విషయములు తెలుసు అని మిగిలిన లేఖనమంతటియందు స్పష్టమవుతుంది. అయితే చరిత్రలో దేవుడు తన ప్రజలతో పాలుపంచుకొనుచుండగా మన హృదయములలో ఉన్న విషయములను రుజువు చేయుటకు లేక బయలుపరచుటకు ఆయన తరచుగా కష్టములను ఉపయోగిస్తాడని ఇది మరియు ఇతర బైబిలు భాగములు ఉదహరిస్తాయి.

యాకోబు మార్గదర్శకత్వమును అందించుచుండగా, తన పాఠకులు ఎదుర్కొనుచుండిన సవాళ్లు వారి విశ్వాసమును పరీక్షించుచున్నవని మాత్రమే అతడు స్థాపించలేదు. వారి శోధనలు వారిలో ఓర్పును కలిగించుటకు కూడా రూపొందించబడినవని కూడా అతడు సూచించాడు.

## ఓర్పు

హుపోమోనే (ὑπομονή) అను గ్రీకు పదమును ఉపయోగిస్తూ యాకోబు పరీక్ష ఓర్పును కలిగిస్తుంది అని వ్రాశాడు. తెలుగు పదమైన "ఓర్పు"ను పోలిన విధముగానే, హుపోమోనే అనగా కష్టములను సహించుట అయ్యున్నది. కాబట్టి, దేవుని ప్రజలకు సహించుటకు మరియు క్రీస్తునందు నమ్మకమైన విశ్వాసములో కొనసాగుటకు శక్తినిచ్చుట ద్వారా శోధనలు విశ్వాసము యొక్క నిజాయితీని రుజువు చేశాయని యాకోబు వర్ణించాడు.

సాధారణ పదములలో, ఓర్పును గూర్చిన క్రొత్త నిబంధన బోధన రెండింతలుగా ఉన్నది. ఒక వైపున, ఓర్పు దేవుని కృపా వరమైయున్నది. యేసును నూతన జీవితములోనికి లేపిన పరిశుద్ధాత్మ నూతన జీవితములోను మరియు నమ్మకమైన విధేయతలోను నడుచుటకు మనలను బలపరుస్తాడు కాబట్టి క్రీస్తు అనుచరులు తమ విశ్వాసములో ఓర్పు లేక సహనము కలిగియుంటారని రోమా. 6:1-14 వంటి వాక్యభాగములు బోధిస్తాయి. కాబట్టి, ఓర్పు కలిగియుండుటకు మానవ కృషి అవసరమైయున్నప్పటికీ, మనలో కార్యము చేయుచున్న దేవుని కొనసాగు కృప ద్వారా మాత్రమే మనము భద్రపరచబడతామని జ్ఞాపకముంచుకోవాలి.

అయితే మరొక వైపు, నిత్య రక్షణ కొరకు ఓర్పు అనునది ఒక అవసరత అని కూడా క్రొత్త నిబంధన మనకు స్పష్టము చేస్తుంది. మరొక మాటలో, రక్షణ విశ్వాసమును కనుపరచినవారు, అవసరత కొలది తమ విశ్వాసములో ఓరిమిని కనుపరుస్తారు. కొలస్సీ. 1:22-23లో పౌలు సెలవిచ్చిన మాటలను వినండి:

> [దేవుని] సన్నిధిని పరిశుద్ధులుగాను నిర్దోషులుగాను నిరపరాధులుగాను నిలువబెట్టుటకు ఆయన మాంసయుక్తమైన దేహమందు మరణమువలన ఇప్పుడు మిమ్మును సమాధానపరచెను. పునాదిమీద కట్టబడినవారై స్థిరముగా ఉండి, మీరు విన్నట్టియు, ఆకాశముక్రింద ఉన్న సమస్తసృష్టికి ప్రకటింపబడినట్టియు ఈ సువార్తవలన కలుగు నిరీక్షణనుండి తొలగిపోక, విశ్వాసమందు నిలిచి యుండినయెడల ఇది మీకు కలుగును (కొలస్సీ. 1:22-23).

కొలస్సయలోని క్రైస్తవులు దేవునితో సమాధానపడితిరి అని పౌలు ఇక్కడ ఉద్ఘాటించుచున్నాడు. అయితే వారు తమ విశ్వాసమునందు కొనసాగితేనే ఇది వాస్తవమవుతుంది అను నిశ్చయతను వారు కలిగియుండవచ్చు. దేవుని కృప ద్వారా రక్షణ అను సందేశమునకు ఈ ఓరిమి యొక్క అవసరత వ్యత్యాసమైనదిగా లేదు. బదులుగా, ఇది సువార్తలో ఉన్న నిరీక్షణ అయ్యున్నది.

తన మార్గదర్శకత్వములో, ఓర్పును కలిగించు విశ్వాసము యొక్క పరీక్షను గూర్చి మాత్రమే యాకోబు చర్చించలేదు. ఓర్పు వలన కలుగు సంపూర్ణత గూర్చి కూడా అతడు మాట్లాడుట కొనసాగించాడు.

## సంపూర్ణత

> యాకోబు పత్రిక క్రైస్తవ పరిపక్వత లేక సంపూర్ణతను గూర్చి మాట్లాడు పుస్తకమైయున్నది. ఈ పుస్తకము న్యాయవాదమునకు సంబంధించినది అని కొందరు అనవచ్చు; ఇది నియమములకు సంబంధించినది; ఇది ఖచ్చితముగా నేను చేయవలసినదానిని చేయుట అయ్యున్నది అని అనవచ్చు. కాని వాస్తవానికి క్రైస్తవునిగా నీవు అభివృద్ధి చెందుటకు, ప్రత్యేకముగా కఠినమైన సామాజిక సందర్భాలలో నివసించు క్రైస్తవ జీవనము అభివృద్ధి చెందుటకు ఈ పుస్తకము ఉద్దేశించబడింది. సంఘములో పాలువరమైయుండుట కష్టమైన పని; యాకోబు దీనిని గ్రహించాడు. మరియు ఈ లోకములో, మరియు సంఘములో నివసించుటకు, లోకములో మరియు సంఘములో వృద్ధి చెందుటకు మీకు సంపూర్ణత అవసరమైయున్నది; మీరు పూర్ణులుగాను, సం పూర్ణులుగాను ఉండవలెను. మరియు ఇలా ఏ విధంగా ఉండాలో, జీవితములో సంపూర్ణతను ఎలా సాధించాలో, లోకము, అపవాది, మరియు శరీరము మీ జీవితములో కలిగించు ఆటంకములను ఎదుర్కొనుటకు ఎలా సిద్ధంగా ఉండాలో యాకోబు తెలియజేయుచున్నాడు. మరియు యాకోబు విషయములో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, అది శ్రమలతో ఆరంభమవుతుంది. శ్రమ ఒక మూస వలె ఉన్నది; అది సందర్భమైయున్నది; అది క్రైస్తవ పరిపక్వత కలుగు జిం

> అయ్యున్నది. దానిలోనే మీ విశ్వాసము సాగుచేయబడుతుంది మరియు వృద్ధిచేయబడి రానున్న సమస్యలను ఎదుర్కొనుటకు సిద్ధపరచబడుతుంది. శ్రమ, శోధన, మరియు బాధను అనుభవించుచు మీరు వాటిని అధిగమించుచుండగా, ఆత్మ ద్వారా మీ విశ్వాసము, క్రీస్తు మరియు ఆయన ధర్మశాస్త్రము మరియు ఆయన జ్ఞానము ద్వారా వాక్యమందు కార్యము చేయుచు, రానున్న శోధనల కొరకు మీ విశ్వాసమును పెంచుతుంది, బలపరుస్తుంది మరియు సిద్ధపరుస్తుంది.
>
> — డా. థామస్ ఎల్. కీన్

1:4లో యాకోబు వ్రాసిన మాటలను మరొకసారి వినండి:

> మీరు సంపూర్ణులును, అనూ నాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి (యాకోబు 1:4).

శోధనలు మరియు ఓర్పు సంపూర్ణతను కలిగిస్తాయి కాబట్టి, ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి అని యాకోబు తన శ్రోతలకు చెబుతున్నాడు. ఓర్పు వారిని పరిపక్వముగాను, సంపూర్ణులుగాను, ఏ లోటు లేనివారిగాను చేస్తుంది.

ఇక్కడ మనము కొంచెం జాగ్రత్తగా ఉండాలి. యాకోబు ఇక్కడ మనము జీవితములో నైతిక పూర్ణతను పొందుకొను విధముగా పూర్ణులమవుతామని లేక ఏ లోటు లేకుండా ఉంటామని చెప్పుటలేదు. "మనము పాపములేనివారమని చెప్పుకొనిన యెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మనలో సత్య ముండదు" అని 1 యోహాను 1:8 వంటి లేఖన భాగములలో మనము చూస్తాము. అయితే దేవునియందు విధేయతలో మనము ఎదుగుతాము అని, మరియు క్రీస్తు తిరిగివచ్చినప్పుడు కలుగు తీర్పు సమయమందు మనలను అనర్హులను చేయు విధముగా మనలో ఏ లోటు ఉండదు అను విషయము మాత్రం యాకోబు మనస్సులో ఉన్నది.

పరీక్ష, ఓర్పు, సంపూర్ణతలకు సంబంధించిన మార్గదర్శకత్వమును ఇచ్చిన తరువాత, ఈ ప్రకియ యొక్క చివరిలో గొప్ప ప్రతిఫలము కలుగుతుంది అని యాకోబు సూచించాడు.

## ప్రతిఫలం

1:12లో ఇలా వ్రాస్తూ అతడు ఈ ప్రతిఫలమును ప్రస్తావించాడు:

> శోధన సహించువాడు ధన్యుడు; అతడు శోధనకు నిలిచినవాడై ప్రభువు తన్ను ప్రేమించువారికి వాగ్దానము చేసిన జీవకిరీటము పొందును (యాకోబు 1:12).

ఇక్కడ యాకోబు వివరించినట్లు, శోధనలను సహించువాడు పరీక్షయందు నిలిచినవాడవుతాడు. మరియు వారు జీవకిరీటమును, అనగా తనను ప్రేమించువారికి [ప్రభువు] వాగ్దానము చేసిన మహిమగల దేవుని రాజ్యమందు నిత్య జీవ కిరీటమును పొందుతారు. ఈ దృష్టికోణములన్నిటిని ఒక చోటికి తెచ్చుట ద్వారా, యాకోబు తన శ్రోతలకు తీక్షణమైన విశ్లేషణ జ్ఞానమును ఇచ్చుచున్నాడు. వారు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఎదుర్కొనుచుండిన శోధనలను అర్థము చేసుకొనుటకు అతడు వారికి మార్గదర్శకమును ఇచ్చాడు. వాస్తవానికి, ప్రతి శోధన దేవుని యొద్ద నుండి వచ్చు వరమైయుండి, దాని యొక్క నిత్య మేలు కొరకు రూపొందించబడినది.

> పత్రిక యొక్క ఆరంభము నుండి యాకోబు మాట్లాడు ఒక విషయము, మరియు తరువాత పత్రిక అంతటిలో కనిపించు ఒక అంశము ఏమనగా, శ్రమల మధ్య సహనము కలిగియుండుట యొక్క ప్రాముఖ్యత. మరియు ఇదే క్రైస్తవ సంపూర్ణతకు దారి తీస్తుంది అని అతడు చెబుతున్నాడు. మొదటి అధ్యాయము యొక్క ఆరంభములో అతడు అంటాడు "నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి," ఇలా ఎందుకు జరుగుతుందో తరువాత వర్ణిస్తాడు: "మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి." తరువాత అతడు ఇలా వ్రాస్తున్నాడు: "మీరు సంపూర్ణులును, అనూనాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి." కాబట్టి, శ్రమ అనునది దేవుడు మనతో లేడనుటకు ఒక చిహ్నమైయున్నదని మనము అనుకోవచ్చుగాని, శ్రమ అనునది దేవుడు కార్యము చేయబోవుచున్నాడు అనుటకు, మన శ్రమ లేకుండాగాక, మన శ్రమల ద్వారా తాను కోరు విధముగా మనలను రూపించుచుటకు చిహ్నముగా ఉన్నదన్నట్లు యాకోబు శ్రమను చూస్తున్నాడు. మరియు అక్కడే మనము సంపూర్ణతలో ఎదుగుతాము. అతడు మొదటి అధ్యాయము 12వ వచనములో ఇలా వ్రాస్తూ కొనసాగించాడు "శోధన సహించువాడు ధన్యుడు; అతడు శోధనకు నిలిచినవాడై ప్రభువు తన్ను ప్రేమించువారికి వాగ్దానము చేసిన జీవకిరీటము పొందును." కాబట్టి శ్రమను గూర్చి ఆలోచించుటకు అతడు మనకొక భిన్నమైన దృష్టికోణమును ఇస్తున్నాడు. మరియు అది తప్పించుకొనవలసిన ఒక విషయము కాదు, అలాగే వెదకవలసిన విషయము కూడా కాదు, కాని మన సంస్కృతిలో మనము సఫలతను శ్రమను తప్పించుకొనుటగా ఊహించుకుంటాము, కాని శ్రమ అనునది ఎదుగుటకు ఒక అవకాశము అని ఇక్కడ అతడు వర్ణించుచున్నాడు. క్రైస్తవ సంపూర్ణత కొరకు మూసను అతడు తెలియపరచుచున్నాడు.
>
> — రెవ. డా. థుర్మాన్ విలియమ్స్

విశ్లేషణ జ్ఞానము మీద యాకోబు పెట్టిన దృష్టి తన శ్రోతల యొక్క కఠినమైన పరిస్థితుల మధ్య వారి అవసరతను గూర్చి మాట్లాడింది. అది వారికి మార్గదర్శకత్వమును కూడా అందించింది. కాని ఇప్పుడు, విశ్లేషణ జ్ఞాన మార్గమునకు విశ్వాసము ఎలా అవసరమైయున్నదో మనము చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## విశ్వాసము

దీనిని గూర్చి మీరు ఆలోచించినప్పుడు, తమ శోధనలను గూర్చి యాకోబు అతని శ్రోతలకు ఇచ్చిన మెళకువలు సామాన్య క్రైస్తవ బోధనలైయున్నాయి. మన జీవితములో సమస్యలు ఎదురైనప్పుడు, మనము ఎంతగా వాటిలో మునిగిపోతామంటే, అత్యంత మౌలికమైన క్రైస్తవ నమ్మకములను పట్టుకొనియుండుట కూడా కష్టమైన పనిగా మనము భావిస్తాము. తన శ్రోతల విషయములో కూడా ఇదే జరుగుతుంది అని యాకోబు భయపడ్డాడు. కాబట్టి, అతడు వారికి అందించిన మెళకువలను హత్తుకొనుట కొరకు వారు విశ్వాసము ద్వారా దేవుని వైపుకు తిరగాలని అతడు వెంటనే సూచించాడు. యాకోబు 1:5లో మనము ఈ మాటలను చదువుతాము:

> మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింపబడును (యాకోబు 1:5).

శోధనల మధ్య దేవుని యొక్క దాగియున్న ఉద్దేశ్యములను అర్థము చేసుకొను జ్ఞానము కావాలని మనము కోరితే, మనము "దేవుని అడగాలని" యాకోబుకు తెలుసు. అయితే దీని తరువాత 1:6-8లో ఇలా చెబుతూ, యాకోబు జ్ఞానము కొరకు ప్రార్థనను విశ్వాసముతో జతపరచాడు:

> అయితే అతడు ఏమాత్రమును సందేహింపక విశ్వాసముతో అడుగవలెను; సందేహించువాడు ... ద్విమనస్కుడై, తన సమస్త మార్గములయందు అస్థిరుడు గనుక ప్రభువువలన తనకేమైనను దొరుకునని తలంచుకొనరాదు (యాకోబు 1:6-8).

ఇక్కడ మనము చూస్తున్నట్లు, జ్ఞానము కొరకు ప్రార్థనలు విశ్వాసము ద్వారా చేయబడాలని యాకోబు కోరాడు. లేని యెడల మనము ద్విమనస్కులమవుతాము.

దురదృష్టవశాత్తు, ద్విమనస్కులుగాక విశ్వాసముతో అడగమని యాకోబు ఇచ్చిన హెచ్చరికలను అనేకమంది సద్భావనగల క్రైస్తవులు అపార్థం చేసుకున్నారు. మనము చేయు ప్రార్థనా విజ్ఞాపనల యందు నిశ్చయత కలిగియుండమని యాకోబు చెబుతున్నాడు అని వారి ఆలోచించారు. చాలాసార్లు, మనకు తగిన విశ్వాసము ఉంటే, మనకు నచ్చిన విధముగా దేవుడు మన ప్రార్థనలకు జవాబు ఇస్తాడని అనేకమంది క్రీస్తు అనుచరులు నమ్ముతారు. అయితే యాకోబు యొక్క మనస్సులో ఇది లేదు. "విశ్వాసము ద్వారా" అడుగుట అంటే "దేవునికి నమ్మకముగా ఉండుట" అని యాకోబు నమ్మాడు. "విశ్వాసము ద్వారా" అడుగుటకు వ్యతిరేక పదమును ద్విమనస్కులైయుండుట అని యాకోబు వర్ణించాడు కాబట్టి ఈ విషయము మనకు తెలుసు. ద్విమనస్కులైయుండుట అంటే దేవుని మీద తీవ్రమైన తిరుగుబాటు చేయుట అయ్యున్నదని యాకోబు నమ్మాడు. 4:8-9లో ద్విమనస్కులను గూర్చి యాకోబు పలికిన మాటలను వినండి:

> దేవునియొద్దకు రండి, అప్పుడాయన మీయొద్దకు వచ్చును, పాపులారా, మీ చేతులను శుభ్రముచేసికొనుడి; ద్విమనస్కులారా, మీ హృదయములను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> పరిశుద్ధపరచుకొనుడి. వ్యాకులపడుడి, దుఃఖపడుడి, యేడువుడి, మీ నవ్వు దుఃఖమునకును మీ ఆనందము చింతకును మార్చుకొనుడి (యాకోబు 4:8-9).

ద్విమనస్సు గల ప్రజలు ప్రార్థించునప్పుడు నిశ్చయతలేనివారు మాత్రమే కాదు అని ఇక్కడ గమనించండి. వారు తమ హృదయములను శుద్ధిచేసుకోవలసిన పాపులైయున్నారు. వారి అపనమ్మకత్వము ఎంత తీవ్రమైనది అంటే, దుఖము మరియు ఏడ్పు వారికి తగినదే.

కాబట్టి, యాకోబు పత్రిక యొక్క సందర్భములో, దేవుడు ప్రార్థనకు జవాబును దయచేస్తాడు అను నిశ్చయతలేనివారిని గూర్చి మాత్రమే అతడు మాట్లాడుటలేదు. దేవుని మంచితనమును తిరస్కరించుటను గూర్చి అతడు ప్రధానముగా మాట్లాడుతున్నాడు. స్పష్టముగా, యాకోబు శ్రోతలలోని కొందరు వారి వైఫల్యములను బట్టి దేవుని నిందించారు. దేవుడు వారికి శోధనలను కలిగించాడని, మరియు దేవుడు వారిని పాపము చేయునట్లు శోధించుచున్నాడు కాబట్టి దేవుడు కూడా దుష్టుడైయున్నాడని వారు తర్కించారు. దేవునికి విరోధముగా ఇట్టి పచ్చి తిరుగుబాటును యాకోబు "ద్విమనస్సు" అని సంబోధించాడు. ఈ గంభీరమైన దురాభిప్రాయమును గూర్చి 1:13-14లో యాకోబు సెలవిచ్చిన మాటలను వినండి:

> దేవుడు కీడు విషయమై శోధింపబడనేరడు; ఆయన ఎవనిని శోధింపడు గనుక ఎవడైనను శోధింపబడినప్పుడు నేను "దేవునిచేత శోధింపబడుచున్నానని అనకూడదు" (యాకోబు 1:13). ప్రతివాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులు కొల్పబడిన వాడై శోధింపబడును (యాకోబు 1:13-14).

ఇక్కడ "శోధింపబడుట" అని అనువదించబడిన గ్రీకు పదము *పెయిరాజో* (πειράζω) అయ్యున్నదని, మరియు 1:2లో ఇదే పదము "శోధనలు" అని అనువదించబడింది అని గుర్తించుట చాలా ప్రాముఖ్యమైయున్నది. అయితే [దేవుడు] స్వయంగా ఎవరిని శోధించడు అని యాకోబు నొక్కి చెప్పాడు. ఈ అనువాదము గ్రీకు సర్వనామమైన *ఔటోస్* (αὐτός) లేక "స్వయంగా" అను పదము యొక్క తీవ్రమైన ఉపయోగమును ప్రతిబింబిస్తుంది. దేవుడు "ఎవనిని" "శోధింపడు" — లేక పరీక్షించడు — అని మాత్రమే ఇది తెలుపదు. ఇది అక్షరార్థముగా, "[దేవుడు] *స్వయంగా* ఎవనిని శోధింపడు" అని చెబుతుంది.

యోబు గ్రంథములోని మొదటి అధ్యాయములలో నుండి మనము నేర్చుకొనుచున్నట్లు, దేవుడు అన్ని శ్రమలు, శోధనలు మరియు పరీక్షల మీద నియంత్రణ కలిగియున్నాడు. అయితే, పరలోక న్యాయస్థానములలో జరిగిన వర్ణనములలో, యోబు శ్రమల వెనుక ఉన్న దేవుని ఉద్దేశ్యము యోబు యొక్క మేలు కొరకేగాని, అతనికి హాని కలిగించుట కొరకు కాదని స్పష్టమవుతుంది. యోబును పాపము చేయునట్లు పురికొల్పుటకు సాతాను అతనిని శోధించాడుగాని దేవుడు శోధించలేదు.

కాబట్టి, విశ్వాసము ద్వారా జ్ఞానము కొరకు ప్రార్థిస్తూ, ద్విమనస్కులైయుండకపోవుట బైబిలు బోధనలన్నిటిలో ఒక అత్యంత మౌలికమైన దానిని ఉద్ఘాటించుట అవుతుంది: అది దేవుని మంచితనము. కఠినమైన పరిస్థితులలో ఆయన జ్ఞానము కొరకు మనము వెదకుచుండగా, మనము దేవుని మంచితనమును సందేహించకూడదు. లేనియెడల, దేవుడు మనకు జ్ఞానమును అనుగ్రహిస్తాడని నమ్ముటలో ఏ కారణము ఉండదు. 1:17లో యాకోబు వ్రాస్తునట్లు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> శ్రేష్ఠమైన ప్రతియీవియు సంపూర్ణమైన ప్రతి వరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రియొద్దనుండి వచ్చును; ఆయనయందు ఏ చంచలత్వమైనను గమనాగమనములవలన కలుగు ఏ ఛాయయైనను లేదు (యాకోబు 1:17).

దేవుడు "జ్యోతీర్మయుడగు తండ్రి" అయ్యున్నాడు. ఆయన "శ్రేష్టమైన" మరియు "సంపూర్ణమైన" వరములను మాత్రమే అనుగ్రహిస్తాడు. కాబట్టి, మన కొరకు ఆయన ఉద్దేశ్యములు ఎల్లప్పుడూ శ్రేష్టమైనవిగాను, సంపూర్ణమైనవిగాను ఉన్నాయి. మనము విశ్లేషణ జ్ఞాన మార్గమును అనుసరించుచుండగా ఇది మన ధృడమైన విశ్వాస సమర్పణ అయ్యుండాలి.

యాకోబు పత్రికలో ఉన్న రెండు జ్ఞాన మార్గములను గూర్చి మన అధ్యయనములో, విశ్లేషణ జ్ఞానము మీద యాకోబు పెట్టిన దృష్టిని ఇప్పటి వరకు మనము చూశాము. ఇప్పుడు మన రెండవ ముఖ్యమైన అంశమును చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము. జ్ఞానమును ఆచరణలో పెట్టుటను గూర్చి ఈ క్రొత్త నిబంధన పుస్తకము ఏమి బోధిస్తుంది?

## ఆచరణాత్మక జ్ఞానము

ఏదో ఒక సందర్భములో మనమంతా ఎంతో జ్ఞానము కలిగిన ప్రజలను కలిసేయుంటాము. ఇతరులకు తెలియని అనేక విషయములను గూర్చిన అవగాహన ద్వారా వారు ప్రతి ఒక్కరిని ఆకర్షిస్తారు. కాని కొన్నిసార్లు, వీరికి ఆచరణాత్మక జీవితమును గూర్చి పెద్దగా తెలియదు. తమ ఆలోచనలను సరియైన క్రియలు మరియు వైఖరులుగా ఎలా మార్చాలో వీరికి తెలియదు. అనేక విధాలుగా, యాకోబు ఈ పుస్తకములో ఈ సమస్యను గూర్చి మాట్లాడాడు. మనము ఇంతకు ముందు చూసినట్లు, *విశ్లేషణ* జ్ఞానము మీద దృష్టిపెట్టుట ద్వారా అతడు తన పత్రికను ఆరంభించాడు. మనము ఎదుర్కొను శోధనల వెనుక ఉన్న దాగియున్న దేవుని ఉద్దేశ్యములను గూర్చిన మెళకువలను తెలుసుకొనుట ఎంత ప్రాముఖ్యమైయున్నదో అతడు గ్రహించాడు. అయితే అతడు ఆచరణాత్మక జ్ఞానమును — ఈ జ్ఞానమును దేవునికి ఇష్టమైన క్రియలు మరియు వైఖరుల రూపములో మరల్చు సామర్థ్యము — కూడా ఉద్ఘాటించాడు.

సరళత కొరకు, మునుపటి మన చర్చను పోలిన విధానములలో మనము ఆచరణాత్మక జ్ఞానమును గూర్చి మాట్లాడదాము. మొదటిగా, ఆచరణాత్మక జ్ఞానము యొక్క అవసరతను మనము చూద్దాము. రెండవదిగా, యాకోబు తన శ్రోతలకు ఏ విధంగా మార్గదర్శకత్వమును ఇచ్చాడో చూద్దాము. మరియు మూడవదిగా, విశ్వాసము మరియు ఆచరణ మధ్య ఉన్న అనుబంధమును మనము చూద్దాము. తన శ్రోతలు కలిగియుండిన ఆచరణాత్మక జ్ఞానము యొక్క అవసరతను యాకోబు ఎలా ఉద్ఘాటించాడో ముందుగా చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## అవసరత

మనము ఇంతకు ముందు చూసినట్లు, యాకోబు "జ్ఞానము మరియు "జ్ఞాని" అను పదములను కేవలం రెండు నేపథ్యములలో మాత్రమే ఉపయోగించాడు. వీటిలో మొదటిది 1:2-18లో ఉన్నది, మరియు అక్కడ యాకోబు విశ్లేషణ జ్ఞానమును ఉద్ఘాటించాడు. రెండవది 3:13-18లో ఉన్నది, అక్కడ యాకోబు జ్ఞానమును ఆచరణలో పెట్టవలసిన అవసరతను ఉద్ఘాటించాడు.

> యాకోబు పత్రిక చాలా ఆచరణాత్మకమైన పత్రికయైయున్నది, మరియు ప్రజలు నమ్ము విషయములను వారు ఆచరణలో పెట్టాలని అతడు కోరాడు. అతడు దీనిని ఎక్కడ నుండి పొందుకున్నాడు? అవును, అతడు స్వయంగా యేసు యొద్ద నుండి ఈ ఆలోచనను పొందాడని నేననుకుంటాను. అనగా, యేసు స్వయంగా బండ మీద లేక ఇసుక మీద ఇల్లు కట్టు ఉపమానములను చెప్పాడు, మరియు "నేను నేకు ఆజ్ఞాపించిన వాటిని నీవు చేయుచున్నావా? నేను బోధించు వాటిని నీవు ఆచరణలో పెడుతున్నావా?" అనునది ఇక్కడ నిర్ధారణ విషయమైయున్నది. యేసు దీనినే కోరుచున్నాడు. తాము నమ్ము విషయములను ఆచరణలో పెట్టు ప్రజల కొరకు ఆయన వెదకుచున్నాడు. "వారు చెప్పు విషయములను జాగ్రత్తగా చేయుడి, కాని వారు చేయు విషయములను అనుకరించవద్దు, ఎందుకంటే వారు బోధించువాటిని వారు ఆచరించరు" అని చెబుతూ ఆయన పరిసయ్యులకు విరోధముగా హెచ్చరించాడు. కాబట్టి, విషయములను ఆచరణలో పెట్టుట మీద యేసు ఎంతో ఉద్ఘాటన ఉంచాడు, కాబట్టి యాకోబు ఇది ప్రాముఖ్యమైనది అని చెబుతూ ఒక విధముగా తన సహోదరుడైన యేసును అనుకరించుచున్నాడు అని నా ఆలోచన. అయితే మరొక కారణం కూడా ఉంది, మరియు దానిని మనము ఆదిమ సంఘము నుండి పొందుకుంటాము, అదేమనగా తన సంఘములోని కొందరు యూదా క్రైస్తవులు యేసు జీవితమును ప్రతిబింబించకుండా ఉండుట వలన క్రైస్తవ సాక్ష్యమునకు కలిగిన నష్టమును యాకోబు అప్పటికే చూచుట ఆరంభించియుండవచ్చు. మీకు తెలుసా, యేసును గూర్చి గొప్ప సిద్ధాంతములు వారి మధ్య ఉన్నాయిగాని వారు వాస్తవానికి వాటిని అనుసరించుటలేదు, కాబట్టి విమర్శ ఏమని వచ్చింది అంటే, "మీరు బోధించువాటిని మీరు అనుసరించరు," మరియు ఇది క్రైస్తవ సందేశమునకు చెడ్డ పేరు తెచ్చింది... "మీరు సంపూర్ణులైయుండుడి" అని యేసు స్వయంగా సెలవిచ్చాడు మరియు యాకోబు ఈ బోధను పునరావృతం చేస్తున్నాడు. ప్రజలు విషయములను ఆచరణలో పెట్టాలని అతడు కోరాడు, మరియు ఇక్కడ మనము ఆ ఉద్ఘాటననే చూస్తాము.
>
> — డా. పీటర్ వాల్కర్

3:13లో అభ్యాసిక జ్ఞానమును గూర్చి యాకోబు పరిచయం చేసిన మౌలిక నియమములను వినండి:

> **మీలో జ్ఞాన వివేకములు గలవాడెవడు? వాడు జ్ఞానముతోకూడిన సాత్వికముగలవాడై, తన యోగ్య ప్రవర్తనవలన తన క్రియలను కనుపరచవలెను (యాకోబు 3:13).**

యాకోబు శ్రోతలలో అనకేమంది పాత నిబంధనతో సుపరిచితులైన యూదా విశ్వాసులు అని మనము జ్ఞాపకము చేసుకొనునప్పుడు, వారిలో కనీసం కొందరు తమనుతాము "జ్ఞాన వివేకము" గలవారిగా భావించుకున్నారు అని అర్థము చేసుకొనుట అంత కష్టం అనిపించదు. ఈ విషయము నిజమైతే వారు దీనిని "తమ యోగ్య ప్రవర్తన" ద్వారా కనుపరుస్తారని యాకోబు నొక్కి చెప్పాడు. మరొక మాటలో, వారికి *ఆచరణాత్మక* జ్ఞానము అవసరమైయుండెను. పాత నిబంధన బోధన మీద — ముఖ్యముగా సామెతలు గ్రంథము మీద — ఆధారపడి జ్ఞానము అనునది లోతైన వేదాంతశాస్త్ర మెళకువలు మాత్రమే కాదని యాకోబు ఎరిగియుండెను.

దేవుని జ్ఞానమును హృదయపూర్వకముగా హత్తుకున్నవారు "జ్ఞానము వలన కలుగు" "మంచి జీవితమును" హత్తుకుంటాడు. అయితే ఈ మంచి జీవితములో "క్రియలు," లేక "కార్యములు" కూడా ఉన్నాయని యాకోబు చూపాడు. మరియు దానిలో "సాత్వీకము" వంటి మంచి వైఖరులు కూడా ఉన్నాయి. మనము చూడబోవుచున్నట్లు, ఆచరణాత్మక జ్ఞానము కొరకు సరియైన క్రియలు మరియు వైఖరులు రెండు ప్రాముఖ్యమైనవిగా ఉన్నాయి.

ఆచరణాత్మక జ్ఞానము యొక్క అవసరతను మరి ఎక్కువగా వివరించుటకు, ఈ పాఠం యొక్క ఆరంభములో మనము ప్రస్తావించిన రెండు రకముల ఆచరణాత్మక జ్ఞానము మధ్య యాకోబు వ్యత్యాసమును చూపాడు. అతడు మొదటిగా భూసంబంధమైన జ్ఞానమును ప్రస్తావించాడు. తరువాత అతడు పరసంబంధమైన జ్ఞానమును గూర్చి మాట్లాడాడు. ముందుగా భూసంబంధమైన జ్ఞానమును చూద్దాము.

## భూసంబంధమైన జ్ఞానము

3:14-16లో, భూసంబంధమైన జ్ఞానమును గూర్చి ఈ వర్ణనను మనము కనుగొంటాము:

> **అయితే మీ హృదయములలో సహింపనలవికాని మత్సరమును వివాదమును ఉంచుకొనినవారైతే అతిశయపడవద్దు, సత్యమునకు విరోధముగా అబద్ధమాడవద్దు. ఈ జ్ఞానము పైనుండి దిగివచ్చునదికాక భూసంబంధమైనదియు ప్రకృతి సంబంధమైనదియు దయ్యముల జ్ఞానము వంటిదియునై యున్నది. ఏలయనగా, మత్సరమును వివాదమును ఎక్కడ ఉండునో అక్కడ అల్లరియు ప్రతి నీచకార్యమును ఉండును (యాకోబు 3:14-16).**

ఈ పాఠం యొక్క మొదటి భాగంలో మనము చూసినట్లు, సంఘములో ధనిక మరియు పేద విశ్వాసుల మధ్య జరుగుతున్న వివాదమును బట్టి యాకోబు ఎంతో చింతించాడు. మరియు 3:14లో, సంఘములో అనేకమంది తమ "హృదయములలో సహింపనలవికాని మత్సరమును వివాదమును ఉంచుకొని"యున్నారను సత్యమును అతడు తెలియజేశాడు. మరియు 15వ వచనం ప్రకారం, వారిలో కనీసం కొందరు దీనిని "జ్ఞానము" అని పిలచి సమర్థించారు. అయితే వారు చేయుచున్న కార్యములను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

బట్టి అతిశయపడవద్దని లేక అతడు వారికి వివరించబోవుచున్న సత్యమును తిరస్కరించవద్దని యాకోబు వారిని హెచ్చరించాడు.

ఆదిమ సంఘములో పేదలు మరియు ధనికుల మధ్య ఉన్న వివాదమును గూర్చి యాకోబు ఎందుకు అంతగా చింతించాడో అర్థము చేసుకొనుట అనేకమంది ఆధునిక క్రైస్తవులకు కష్టమవుతుంది. సంఘములో నేడు కూడా పేద మరియు ధనిక విశ్వాసులు ఉన్నారు, ముఖ్యముగా వేర్వేరు దేశములలో ఉన్న క్రైస్తవులను పోల్చినట్లయితే మరిఎక్కువగా ఉంటారు. అయితే ఆధునిక లోకములో, స్థానిక సంఘములు మొదటి శతాబ్దము కంటే సామాజికముగా ఏకజాతికి చెందినవారు ఎక్కువమంది ఉన్నట్లు అనిపిస్తుంది. ధనిక క్రైస్తవులు ధనికులైన ఇతరులతో కలసి సంఘమునకు వెళ్లుటకు ఇష్టపడతారు, మరియు పేద క్రైస్తవులు పేదలైన ఇతరులతో కలసి సంఘమునకు వెళ్లుటకు ఇష్టపడతారు. అయితే మీ సంఘములోనే బహు ధనవంతులు మరియు కటిక పేదలు ఉన్నారని ఊహించుకోండి. అది ఎంత అలజడిని సృష్టిస్తుంది? కొంతమంది విశ్వాసులు మురికి వస్త్రములను ధరించుకొని సంఘమునకు వస్తారు, వారి తరువాత భోజనము ఎక్కడ నుండి వస్తుందో వారికి తెలియదు, అయితే ఇతరులు ఖరీదైన వస్త్రములను ధరించుకొని అదే గదిలో కూర్చొనియుంటారు, మరియు వారి జేబు నిండా డబ్బు ఉంటుంది. మీ స్థానిక సంఘములో కూడా ఇదే జరిగితే, మీ సంఘము కూడా అలజడిని ఎదుర్కొంటుంది.

యాకోబు దినములలో పేదలు మరియు ధనికుల మధ్య తలెత్తిన వివాదములు తాను వ్రాయుచున్న సంఘములలో గొప్ప నష్టమును కలిగించాయి. స్పష్టముగా, పేదలు ధనమును ఆశించినప్పుడు తమను తాము జ్ఞానులుగా ఎంచుకొని, దానిని పరిపూర్ణముగా సమర్థించారు. పేదల పట్ల దాతృత్వమును చూపమని ఉపదేశించిన పాత నిబంధన సామెతలు వారికి తెలుసు. కాబట్టి, తమ క్రైస్తవ సహోదరి సహోదరులు తమ యొద్ద ఉన్నదానిని పంచుకోవాలి. అలాగే ధనికులు స్వార్థపరులుగా ఉండుటను జ్ఞానముగా పరిగణించి, దానిని పరిపూర్ణముగా సమర్థించారు. పేదరికము సోమరితనమునకు ఫలితమైయున్నదని సెలవిచ్చిన పాత నిబంధన సామెతలను ఉద్ధరణముగా చెబుతూ, ధనము కష్టపడి పని చేయుటకు ప్రతిఫలమైయున్నదని వారు చెప్పారు.

అయితే ఇట్టి జ్ఞానము పొరపాటుపడుట లేక తప్పుదారిపట్టుట కంటే ఘోరమైనది అని యాకోబు సూచించాడు. అది భూసంబంధమైనదియు, అనాత్మీయమైనదియు, ప్రకృతి సంబంధమైనదియు, దయ్యముల జ్ఞానము వంటిదియునైయున్నది. మరియు ఈ దయ్యముల నుండి వచ్చుటను గూర్చిన రుజువు పొరపాటుపడనిది. ఇది సంఘములో అల్లరియు ప్రతి నీచకార్యమునకు దారితీసింది.

> తమను తాము జ్ఞానులుగా ఎంచుకొను ప్రజలను మీరంతా చూసే ఉంటారు, మరియు అట్టి జ్ఞానము చాలాసార్లు అహంకారముతోను, ప్రతికూల స్వభావముతోను, ఇతరులను ఖండించు ఆశతోను నిండియుంటుంది. అట్టి జ్ఞానము దేవుని జ్ఞానము కాదని యాకోబు చెబుతున్నాడు. వాస్తవానికి, అట్టి జ్ఞానము, ఆ భూసంబంధమైన జ్ఞానము, లేక క్రింది నుండి వచ్చు జ్ఞానము, కేవలం అపాయకరమైనది లేక నిరుపయోగమైనది మాత్రమే కాదు అతడు దానిని "దయ్యముల జ్ఞానము" అని పిలుస్తున్నాడు. అయితే, దేవుని జ్ఞానము యెహోవా యందు భయభక్తులలో నుండి పుడుతుంది, ఫలితంగా, దానిలో సాత్వీకము ఉంటుంది; అది దయకలిగినది; దేవుని పట్ల నమ్మకత్వము కలిగియుంటుంది,

> మరియు అట్టి జ్ఞానము తమ సొంత కృషిగాక, యాకోబు చెప్పినట్లు అది దేవుడు వారికి దాతృత్వముతో అనుగ్రహించిన జ్ఞానమైయున్నది. క్రైస్తవులు, గొప్ప జ్ఞానియైన — సొలొమోను కంటే గొప్ప జ్ఞానియైన — యేసు క్రీస్తు యొక్క అనుచరులు అట్టి జ్ఞానమునే తమ జీవితములలో వ్యక్తపరచువారైయుండాలి.
>
> — డా. స్కాట్ రెడ్డ్

తుదకు, దేవుని కార్యమును వ్యాప్తిపరచుటకు బదులుగా, క్రీస్తు శరీరము విభజించబడి, అంతరంగ యుద్ధము చేయుట ఆరంభించింది. అన్నిటి కంటే ఎక్కువగా దేవుని కార్యమును నాశనము చేయుటకు పూనుకున్న దయ్యముల ఎరలో యాకోబు వ్రాసిన సంఘములు పడిపోయాయి. మరియు తన శ్రోతలకు ఆచరణాత్మక జ్ఞానము అవసరమైయున్నదని యాకోబు ఉద్ఘాటించుటకు ఈ నాశనము కారణమైయ్యింది.

నాశనకరమైన భూసంబంధమైన జ్ఞానమును తిరస్కరించుచు ఆచరణాత్మక జ్ఞానము యొక్క అవసరతను తెలియజేసిన తరువాత యాకోబు దీనికి ప్రత్యామ్నాయమైన పరసంబంధమైన జ్ఞానము మీద దృష్టిపెట్టాడు.

## పరసంబంధమైన జ్ఞానము

3:17లో, యాకోబు ఈ భావార్ధకమైన పరసంబంధమైన జ్ఞానమును వర్ణించుచున్నాడు:

> అయితే పైనుండివచ్చు జ్ఞానము మొట్టమొదట పవిత్రమైనది, తరువాత సమాధానకరమైనది, మృదువైనది, సులభముగా లోబడునది, కనికరముతోను మంచి ఫలములతోను నిండుకొనినది, పక్షపాతమైనను వేషధారణయైనను లేనిదియునైయున్నది (యాకోబు 3:17).

ఇక్కడ యాకోబు పరలోకము నుండి వచ్చు జ్ఞానమును గూర్చి, అనగా దేవుని నుండి వచ్చు జ్ఞానమును గూర్చి మాట్లాడుతున్నాడని మనము చూస్తాము. ఈ జ్ఞానము సమాధానకరమైనది, మృదువైనది, సులభముగా లోబడునది, కనికరముతోను మంచి ఫలములతోను నిండుకొనినది, పక్షపాతమైనను వేషధారణయైనను లేనిదియునైయున్నది. మరొక మాటలో, పరసంబంధమైన జ్ఞానము పేదలలోనైనను ధనికులలోనైనను మత్సరమును మరియు స్వార్థమును సమర్థించదు. దేవుని నుండి కలుగు నిజమైన జ్ఞానము సమాధానమును ప్రేమిస్తుంది. ఇతరులను గూర్చి ఆలోచించుట ద్వారా, ఇతరులకు లోబడియుండుట ద్వారా, మరియు కనికరము చూపుట ద్వారా దేవుని ప్రజలు ఈ సమాధానమును కనుపరుస్తారు. వారి మంచి ఫలములను ఫలించి ఏ ఒక్క గుంపుకు కూడా పక్షపాతమును చూపరు. మరియు ఈ క్రియలు మరియు వైఖరులు క్రీస్తు పట్ల ఖచ్చితమైన భక్తి భావనలో నుండి పుడతాయి.

> దేవుని యొద్ద నుండి వచ్చు పైనుండి కలుగు జ్ఞానము — ఎందుకంటే ఇది పైనుండి వస్తుంది — స్వయంగా దేవుని గుణములకు ప్రతిబింబమైయున్నది. అట్టి జ్ఞానము

> పవిత్రమైనది, సమాధానకరమైనది, మృదువైనది, సులభముగా లోబడునది, కనికరముతోను మంచి ఫలములతోను నిండుకొనినది, పక్షపాతమైనను వేషధారణయైనను లేనిదియునైయున్నది అని యాకోబు చెబుతాడు, మరియు ఈ గుణములు యేసును వర్ణిస్తాయి. యేసులో ఈ గుణములన్ని ఉన్నవి. మరియు యాకోబు ఇలాంటి విషయములనే చెబుతున్నాడు — అవి మిమ్మును జీవితములో ముందుకు నడిపించవు, అవి మీకు సఫలతనియ్యవు, వాటిని అనుసరిస్తే మీరు పెద్ద గృహములో నివసించు అవకాశం ఉండకపోవచ్చు, కాని యాకోబు చెబుతున్నట్లు అది మనకు నీతిని, సమాధానమును కలిగిస్తుంది; మరొక మాటలో, నిజమైన శాంతి, నిజమైన సమాధానం. శాంతి, పూర్ణత, సంపూర్ణత, సమాధానము అందరు నిజముగా కావాలనుకుంటారు అనునది ఆసక్తికరమైన విషయము. వారు వీటిని కోరతారు, మరియు భూసంబంధమైన జ్ఞానము ద్వారా వీటిని సంపాదించవచ్చని వారనుకుంటారు, అయితే ఇట్టి సమాధానము పైనుండి కలుగు జ్ఞానములో నుండి వస్తుంది, అది ఒకని సొంత ప్రగతిని కోరదుగాని, 3వ అధ్యాయము 13వ వచనములో యాకోబు సెలవిచ్చినట్లు, దానిలో సాత్వీకము, తగ్గింపు ఉన్నాయి, అది స్వార్థమును కోరక, ఇతరుల ఆరోగ్యము మరియు శ్రేయస్సును కోరుతుంది.
>
> — డా. డెన్ మెక్ కార్ట్నే

3:18లో, యాకోబు ఒక సుపరిచితమైన సామెతను ఉపయోగించి తన శ్రోతలను సంబోధించుచున్నాడు:

> నీతిఫలము సమాధానము చేయువారికి సమాధానమందు విత్తబడును (యాకోబు 3:18).

మత్తయి 5:9లో సమాధానపరచువారిని యేసు దీవించినట్లే, వారు సంఘములో సమాధానపరచువారిగా ఉన్నట్లయితే పేదలు మరియు ధనికులు నీతి అను గొప్ప ప్రతిఫలమును పొందుతారని యాకోబు స్పష్టము చేశాడు.

ఇప్పటి వరకు మనము ఆచరణాత్మక జ్ఞానమును మరియు తన పత్రికలో ఈ అంశమును చర్చించుటకు యాకోబు ఇంత సమయమును ఎందుకు వెచ్చించాడో మనము చూశాము కాబట్టి, దేవుని జ్ఞానమును ఆచరణలో పెట్టుటకు అతడు తన శ్రోతలకు ఇచ్చిన మార్గదర్శకత్వమును ఇప్పుడు చూద్దాము.

## మార్గదర్శకత్వము

ఆచరణాత్మక వేదాంతశాస్త్రము యొక్క అవసరతను గూర్చి క్రీస్తు అనుచరులు సామాన్యముగా మాట్లాడుతుంటారు. మనము ఆచరణాత్మక ప్రసంగములను కోరుకుంటాము. ఎలా జీవించాలో మనకు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నేర్పించు పాఠములను మనము కోరుకుంటాము. మరియు లోకములో అనేక చోట్ల, జీవితములోని ప్రతి విభాగములోను మనకు మార్గదర్శకమును ఇచ్చు ఆధారయోగ్యమైన సాహిత్యములు అందుబాటులో ఉన్నాయి. అయితే మన అనుదిన జీవితముల కొరకు మనము జ్ఞానమును అన్వేషించుచుండగా చాలాసార్లు మనము మరిచిపోయే ప్రమాణములను మరియు ప్రాధాన్యతలను యాకోబు పత్రిక మనకు ఇస్తుంది.

ఆచరణాత్మక జీవనమునకు మార్గదర్శకములను గూర్చి యాకోబు పత్రిక అనేక విషయములను తెలియజేస్తుంది. అయితే, మనము కేవలం రెంటిని మాత్రమే చూద్దాము. మొదటిగా, యాకోబు దేవుని ధర్మశాస్త్రము యొక్క ప్రమాణమును ఎలా ఎత్తిపట్టుకున్నాడో చూద్దాము. రెండవదిగా, దేవుని ధర్మశాస్త్రములోని కొన్ని ప్రాధాన్యతలను యాకోబు ప్రతిపాదించాడు అని మనము చూద్దాము. దేవుని ధర్మశాస్త్రము యొక్క ప్రమాణమును ముందుగా చూద్దాము.

## దేవుని ధర్మశాస్త్రము యొక్క ప్రమాణము

దేవుని పాత నిబంధన ధర్మశాస్త్రమును గూర్చి క్రొత్త నిబంధన లేవనెత్తు కొన్ని హెచ్చరికలను గూర్చి ఆధునిక క్రైస్తవులలో చాలామందికి తెలుసు. ఉదాహరణకు, క్రియల ద్వారా గాక, విశ్వాసము మూలముగా కృప ద్వారా రక్షణ కలుగుతుంది అని మనకు తెలుసు. ధర్మశాస్త్రమునకు విధేయులగుట ద్వారా రక్షణను సంపాదించుకొనుటకు ప్రయత్నించు ప్రతి ప్రయత్నమును ఎదురించుటకు గలతీయులకు వ్రాసిన పత్రికలో పౌలు చెప్పిన మాటలను మనము సరిగానే అనుసరిస్తాము.

అంతేగాక, మనము పాత నిబంధన కాలములో నివసించుచున్నాము అన్నట్లు మనము దేవుని ధర్మశాస్త్రమును అనువర్తించకూడదు అని మనకు తెలుసు. హెబ్రీ పత్రిక వంటి పుస్తకములలోని ఉద్ఘాటనను మనము సరిగానే అనుసరిస్తూ, క్రొత్త నిబంధన యుగములో దేవుని ధర్మశాస్త్రమును అనువర్తించమని క్రీస్తు, ఆయన అపొస్తలులు మరియు ప్రవక్తలు బోధించిన మార్గములలోనే మనము దానిని అన్వయిస్తాము.

ఇప్పుడు, ఈ హెచ్చరికలు ఎంత ప్రాముఖ్యమైనవిగా ఉన్నప్పటికీ, వీటిని మనము యాకోబు పత్రికలో చూడము. బదులుగా, యాకోబు దేవుని ధర్మశాస్త్రమును గూర్చి అనుకూలమైన పదములలో మాట్లాడతాడు. "ధర్మశాస్త్రము యొక్క మూడవ ఉపయోగం" అని సాంప్రదాయకముగా పిలువబడుదానిని అతడు ఉద్ఘాటిస్తాడు. క్రీస్తులో దేవుడు మనకు చూపిన కనికరమునకు మనము వ్యక్తపరచు కృతజ్ఞతగా మనము ధర్మశాస్త్రమును అనుసరిస్తాము.

స్వాతంత్ర్యమునిచ్చు ధర్మశాస్త్రము. యాకోబు దేవుని ధర్మశాస్త్రమును గూర్చి తన పత్రికకు మాత్రమే విశేషమైన రెండు వర్ణనలను ఇస్తాడు. మొదటిగా, అతడు దానిని స్వాతంత్ర్యమునిచ్చు ధర్మశాస్త్రము అని పిలుస్తాడు.

యాకోబు స్వాతంత్ర్యమునిచ్చు ధర్మశాస్త్రమును గూర్చి 1:25 మరియు 2:12లో మాట్లాడాడు. ధర్మశాస్త్రము మనలను పాపపు బానిసత్వమును నుండి, దాని యొక్క నాశనకరమైన పరిణామాల నుండి విడిపిస్తుంది అని అతడు సెలవిచ్చాడు. దేవునికి కృతజ్ఞతగా మనము ధర్మశాస్త్రమును అనుసరించినప్పుడూ, అది వాస్తవానికి మనకు స్వాతంత్ర్యమును అనుగ్రహిస్తుంది. యేసు ఇదే దృక్పథమును గూర్చి మాట్లాడుతూ యోహాను 8:32లో ఇలా సెలవిచ్చాడు:

> [మీరు] సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని (యోహాను 8:32).

రోమా 7:7-13లో, మనలను పాపమునకు బానిసలుగా చేయుటకుగాను మనలో దురాభిలషలను త్వరపెట్టుటకు పాపము ఉపయోగించు సాధనముగా పౌలు ధర్మశాస్త్రమును వర్ణించాడు. అయితే యాకోబు ధర్మశాస్త్రమును "స్వాతంత్ర్యమునిచ్చు ధర్మశాస్త్రము" అని పిలచినప్పుడు, ఆచరణాత్మక జ్ఞానము కొరకు ఒక అధికారిక మార్గదర్శకముగా దేవుని ఆత్మ ధర్మశాస్త్రమును అనుకూలముగా ఏ విధంగా ఉపయోగించుకుంటాడో అతడు వర్ణించాడు.

మనము ఇంతకు ముందు చూసినట్లు, యాకోబు పాఠకులలో అనేకమంది సంఘమునకు హాని కలిగించు మరియు వారిని నిరుత్సాహపరచు పాపపు వలయములలో చిక్కుకొనిపోయారు. మరియు, వారు తమ సొంత జ్ఞాన ఆలోచనలను అనుసరించినంత వరకు, పాపము వారి జీవితములలో కలిగించిన నిరాశను, సమస్యలను మరియు హానిని వారు అధిగమించలేకపోయారు. అయితే దేవుని వాక్యము వారిని పాపము యొక్క జీతము మరియు దాస్యము నుండి ముందుగా వారిని విమోచించిన విధముగానే, పాపము యొక్క విపత్తు మరియు నిరాశల నుండి వారిని విడిపించుటకు దేవుని వాక్యము ఒక ఆచరణాత్మక దైనిక జీవిత ప్రణాళికను స్థిరపరచింది.

> ధర్మశాస్త్రము విశ్వాసి యొక్క జీవితమును నిశ్చయముగా నడిపిస్తుంది, హెచ్చరిస్తుంది, సరిదిద్దుతుంది — కదా? — మరియు దానిని దేవుని చిత్తముతో సామరస్యము కలిగియుండునట్లు నడిపిస్తుంది. అయినను, తుదకు, ఇందు మూలముగానే యాకోబు దీనిని స్వతంత్ర లేక స్వాతంత్ర్యమునిచ్చు ధర్మశాస్త్రము అని పిలుస్తాడు, మరియు మనకు స్వాతంత్ర్యము అను నియమము ద్వారా తీర్పు తీర్చబడుతుంది అని చెబుతాడు. ఇది క్రీస్తు మనకు ఇచ్చిన స్వాతంత్ర్యమైయున్నదని నేను ఆలోచిస్తాను, కాబట్టి మనము ఒకరితో ఒకరు కలసి జీవించాలి మరియు ఒకరితో ఒకరము సామరస్యం కలిగియుండాలి. దేవుడు ఏ పక్షపాతమును చూపక కృపను ఉచితముగా అనుగ్రహించు ఆ ధర్మశాస్త్రము ద్వారా మనకు తీర్పు తీర్చబడుతుంది, కాబట్టి, మనము అట్టి కృపను మరియు నిష్పక్షపాతమును అందరికి అనగా పరిశుద్ధ పౌలు చెబుతున్నట్లు ధనికులకు మరియు పేదలకు, ముసలివారికి మరియు యౌవ్వనులకు, బానిసలకు మరియు స్వతంత్రులకు, స్త్రీలకు మరియు పురుషులకు ఇవ్వాలి.
>
> — డా. జెఫ్రె ఏ. గిబ్బ్స్

ఇందుమూలముగానే 1:22-25లో యాకోబు ఈ విషయమును ఉద్ఘాటించుచున్నాడు:

> మీరు వినువారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, ... స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణమైన నియమములో తేరి చూచి నిలుకడగా

> ఉండువాడెవడో వాడు విని మరచువాడు కాక, క్రియను చేయువాడైయుండి తన క్రియలో ధన్యుడగును (యాకోబు 1:22-25).

ప్రాముఖ్యమైన ఆజ్ఞ. దేవుని ధర్మశాస్త్రము స్వాతంత్ర్యమునిచ్చునది అని చెప్పుటతో పాటుగా, యాకోబు దేవుని ధర్మశాస్త్రమును ప్రాముఖ్యమైన ఆజ్ఞ లేక రాజరిక ఆజ్ఞ అని సంబోధిస్తూ అనుకూలంగా మాట్లాడాడు.

2:8లో యాకోబు ధర్మశాస్త్రమును "ప్రాముఖ్యమైన ఆజ్ఞ" అని పిలచాడు. ఈ పదజాలము పాత మరియు క్రొత్త నిబంధనలన్నిటిలో కనిపించు దేవుని ఆజ్ఞల యొక్క దృక్కోణము వైపుకు దృష్టిని ఆకర్షిస్తుంది. దేవుని ధర్మశాస్త్రము ఆయన ఇచ్చిన రాజరిక శాసనమైయున్నది. ఇది తన రాజ్య పౌరులైన ప్రజలకు సర్వోన్నతమైన పరిపాలకుడు ఇచ్చిన నియమము.

ఇప్పుడు, ఆధునిక లోకములో ఈ రాజరిక రూపకమును అర్థము చేసుకొనుట మనకు కష్టముగా అనిపిస్తుంది. మనలో కొందరు బలమైన రాజులు పరిపాలించు లోకములో నివసించుచున్నారు. అయితే యాకోబు యొక్క శ్రోతలు రోమా సామ్రాజ్యము యొక్క ఆధీనములో నివసించారు. దేవుని ధర్మశాస్త్రమును ప్రాముఖ్యమైన లేక "రాజరిక నియమము" అని పిలుచుటలోని అర్థము వారికి తెలుసు. సరళమైన పదములలో, దేవుని ధర్మశాస్త్రమును తేలికగా తీసుకోకూడదు అని వారు ఎరిగియుండిరి. మనకు నచ్చిన విధముగా అంగీకరించు లేక తిరస్కరించు విషయము కాదు అది. అది విశ్వము యొక్క దైవిక రాజు యొద్ద నుండి వచ్చినది. కాబట్టి, దానిలో కొంత మన మీద సంపూర్ణ అధికారము కలిగినదిగా ఉన్నది.

2:8-10లోని ఒక భాగములో యాకోబు దేవుని యొక్క రాజరిక నియమమునకు ఉన్న అధికారమును ఏ విధంగా వివరించాడో వినండి:

> లేఖనములో ఉన్నట్టి ప్రాముఖ్యమైన యీ ఆజ్ఞను మీరు నెరవేర్చినయెడల బాగుగనే ప్రవర్తించువారగుదురు... ఎవడైనను ధర్మశాస్త్ర మంతయు గైకొనియు, ఒక ఆజ్ఞవిషయములో తప్పి పోయినయెడల, ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధియగును (యాకోబు 2:8-10).

దేవుని ధర్మశాస్త్రము ప్రాముఖ్యమైనదిగా ఉన్నదని అని యాకోబు యొక్క యూదా-క్రైస్తవ శ్రోతలలో అనేకమంది అర్థము చేసుకున్నారు. అయితే మనము ఇక్కడ చూస్తున్నట్లు, వారు ధర్మశాస్త్రమునకు తమకు తోచిన విధముగా లోబడ్డారు. దానిలోని కొన్ని భాగములను పాటించి, మిగిలిన భాగములను నిర్లక్ష్యం చేశారు. కాబట్టి ధర్మశాస్త్రము "లేఖనములలో అగుపడు ప్రాముఖ్యమైన నియమమై"యున్నదని యాకోబు వారికి జ్ఞాపకము చేశాడు. అది వారి దైవిక రాజు యొద్ద నుండి వచ్చింది. ఈ కారణము చేత, "ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు, ఒక ఆజ్ఞ విషయములో తప్పి పోయినయెడల, ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధియగును."

తమ రాజ్యములోని పౌరులు కేవలం *వారికి* నచ్చిన లేక సౌకర్యవంతమైన రాజ్య నియమములను మాత్రమే పాటించుట పురాతన మానవ రాజులకు అంగీకరయోగ్యముగా ఉండేది కాదు. అదే విధముగా, క్రీస్తు అనుచరులు తమకు నచ్చిన లేక సౌకర్యవంతముగా ఉన్న దేవుని రాజ్య నియమములను మాత్రమే అనుసరించుట అంగీకరించబడేది కాదు. పురాతన మానవ రాజులు అట్టి ఎంపికలను తమ రాజరిక

అధికారము మీద తిరుగుబాటుగా భావించేవారు. మరియు అట్టి ఎంపికలను దేవుడు కూడా రాజరిక అధికారమునకు విరోధముగా తిరుగుబాటుగా పరిగణించాడు. దేవుని ధర్మశాస్త్రము ఆచరణాత్మక జ్ఞానమునకు ప్రమాణముగా ఉన్నది, మరియు దానిలోని రాజరిక నియమములన్నిటిని ఖచ్చితముగా అనుసరించుటకు వెదకువారికి అది స్వాతంత్ర్యమును కలిగిస్తుంది.

దేవుని ధర్మశాస్త్రము యొక్క ప్రమాణములో ఆచరణాత్మక జ్ఞానము కొరకు మార్గదర్శకత్వము ఉన్నదని యాకోబు తెలియజేశాడు అని మనము చూశాము కాబట్టి, ఇప్పుడు దేవుని ధర్మశాస్త్రములోని ప్రాధాన్యతలను అతడు ఉద్ఘాటించిన విధానములను చూద్దాము.

## దేవుని ధర్మశాస్త్రము యొక్క ప్రాధాన్యతలు

సూటిగా మాట్లాడితే, దేవుడు మనకు ఇచ్చిన ఆజ్ఞలన్నిటిని పాటించుచున్నాము అని క్రైస్తవులు సెలవిచ్చినప్పుడు, మనము ఒక ఆచరణాత్మక సమస్యను ఎదుర్కొంటాము. వాటిని పాటించుట ప్రక్కన పెట్టండి, గుర్తుంచుకొనుటకు కూడా కష్టమైనన్ని ఆజ్ఞలు ఉన్నాయి. కాబట్టి, మనకు ఉన్న పరిమితుల కారణంగా, మనము దీని మీద లేక దాని మీద మాత్రమే ధ్యాసను ఉంచగలము. అవును, మనకు నచ్చిన లేఖన భాగముల మీద మాత్రమే దృష్టిపట్టుట ద్వారా దేవుని వాక్యము యొక్క అధికారమును చిన్నచూపు చూసే ఉచ్చులో మనము సులువుగా పడిపోయే అవకాశం ఉంది. ఈ సమస్యను అధిగమించుటకు, ధర్మశాస్త్రము స్వయంగా మనకు ఇచ్చు ప్రాధాన్యతలను మనము గుర్తించాలి. మరియు దేవుని ధర్మశాస్త్రములోని ముఖ్యమైన కోణములకు మనము ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలి.

మత్తయి 22:34-40లో యేసు దేవుని ప్రాధాన్యతలతో వ్యవహరించాడు అని మీరు జ్ఞాపకము చేసుకోవచ్చు. ఈ వచనములలో, ఆయన రెండు గొప్ప ఆజ్ఞలను గుర్తించాడు. ద్వితీ. 6:5లో దేవుని ప్రేమించుమని ఇవ్వబడిన ఆజ్ఞ మనము దృష్టిలో ఉంచుకోవలసిన అత్యంత ప్రాముఖ్యమైన నియమమైయున్నదని ఆయన ప్రకటించాడు. మరియు లేవీ. 19:18లో నుండి మన పొరుగువారిని ప్రేమించుట అను నియమమును రెండవ అత్యంత ప్రాముఖ్యమైన నియమముగా అతడు గుర్తించాడు.

దేవుని ప్రేమించుట అతి గొప్ప ఆజ్ఞ అయ్యున్నదని అపొస్తలుడైన పౌలు స్పష్టముగా అర్థము చేసుకున్నాడు. అయితే గలతీ. 5:14లో, మన పొరుగువారిని మన వలె ప్రేమించాలి అను నియమములో ధర్మశాస్త్రము అంతా నెరవేర్చబడుతుంది అని అతడు చెప్పాడు. ఆసక్తికరముగా, యాకోబు కూడా ఇదే పని చేశాడు. 2:8-10లోని మిగిలిన భాగములో రెండవ గొప్ప ఆజ్ఞ మీద యాకోబు ఉంచిన ఉద్ఘాటనను వినండి:

> మెట్టుకు "నీవలె నీ పొరుగువాని ప్రేమించుమను" లేఖనములో ఉన్నట్టి ప్రాముఖ్యమైన యీ ఆజ్ఞను మీరు నెరవేర్చినయెడల బాగుగనే ప్రవర్తించువారగుదురు. మీరు పక్షపాతము గలవారైతే ధర్మశాస్త్రమువలన అపరాధులని తీర్చబడి పాపము చేయువారగుదురు. ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు, ఒక ఆజ్ఞవిషయములో తప్పి పోయినయెడల, ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధియగును (యాకోబు 2:8-10).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

లేవీ. 19:18లోని మాటలను ఉపయోగిస్తూ యాకోబు రాజరిక నియమము యొక్క ప్రాధాన్యతలను క్రోడీకరించిన విధానమును గమనించండి. "నిన్ను వలె నీ పొరుగువాని ప్రేమించుము."

యాకోబు ఇలా ఎందుకు చేశాడు అనునది మర్మము కాదు. ఈ రెండవ అతి గొప్ప ఆజ్ఞను నిర్లక్ష్యం చేయుట ద్వారా సంఘములోని పేద మరియు ధనిక విశ్వాసుల మధ్య అలజడి కలిగింది.

ధనికుల పక్షమున "పక్షపాతము గలవారు" "ధర్మశాస్త్రమువలన అపరాధులని తీర్చబడుదురు" అని యాకోబు ఇక్కడ చెప్పాడు. మరియు ఇది చిన్న విషయము కాదు. ఇతర ఆజ్ఞలను పాటించుచు ఈ ఒక్క ఆజ్ఞను మాత్రమే నిర్లక్ష్యం చేయువారు "ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధియగును." కాబట్టి, ఆచరణాత్మక జ్ఞానము కొరకు అధికారిక మార్గదర్శమైన దేవుని ధర్మశాస్త్రము మన పూర్ణ హృదయములతో దేవుని ప్రేమించుట అను నియమము తరువాత ఒకరి నొకరు ప్రేమించుకొనుటకు రెండవ ప్రాధాన్యతను ఇస్తుంది. 1:27లో యాకోబు ధనవంతులకు జ్ఞాపకము చేసినట్లు:

> తండ్రియైన దేవునియెదుట పవిత్రమును నిష్కళంకమునైన భక్తి యేదనగా దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించుటయు, ఇహలోకమాలిన్యము తనకంటకుండ తన్నుతాను కాపాడుకొనుటయునే (యాకోబు 1:27)

> కాబట్టి, నిజమైన భక్తికి పరీక్ష ఏమిటి? సరే, మిమ్మును సమాజములో మంచిగా చూపు నైతికమైన మంచి పనులు చేయుట కాదు, కాని నిజమైన పరీక్ష ఎవరు చూడనప్పుడు, మీరు ప్రతిఫలమేమి దక్కనప్పుడు దేవుని మార్గములను అనుసరించుటయే — దేవుడు అనాధలను పోషించువాడు; దేవుడు విధవరాండ్రలను సంరక్షించువాడు. అనాధ ఎవరు? విధవరాలు ఎవరు? మీకు తిరిగి ఏమి ఇవ్వలేని వ్యక్తి. కాబట్టి, మీ పొరుగువానికి లేక మీ నాయకునికి మేలు చేయుట నిజమైన భక్తికి రుజువుగా పరిగణించబడదు. అయితే, దేవుడు పేదలను ప్రేమిస్తాడు అని మీకు తెలుసు; దేవుడు అత్యంత బలహీనులను సంరక్షిస్తాడు మరియు దానికి ప్రతిగా ఆయన తన కొరకు ఏ ప్రతిఫలమును ఆశించడు. అవును, ఆయన మన స్తుతిని పొందుతాడు మరియు మనము చేయు మేలును బట్టి ఆయన సంతోషిస్తాడు. అయితే తిరిగి ఏమి ఇవ్వలేనివారిని సంరక్షించుట అతి పెద్ద పరీక్ష అయ్యున్నది.
>
> — డా. డెన్ డోరియని

పేదలైన తమ పొరుగువారిని ప్రేమించుట ద్వారా ధనికులు దేవుని ధర్మశాస్త్రములోని ప్రాధాన్యతలను అనుసరించాలి అని యాకోబు ఉద్ఘాటించాడు. అయితే ఆచరణాత్మక జ్ఞానము కొరకు పొరుగువానిని ప్రేమించుట ఎంత ప్రాముఖ్యమైయున్నదంటే, అది పేదలుకు కూడా ఎలా అనువర్తించబడుతుందో యాకోబు ఉద్ఘాటించాడు. కొన్ని ఉదాహరణలు ఏమనగా, మన పొరుగువారిని ప్రేమించుట అంటే వారిని దీవించుటకు సాధనములుగా మన నాలుకలను ఉపయోగించాలి అని యాకోబు తన పత్రిక అంతటా స్పష్టము చేశాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఒకరితో ఒకరు "వినుటకు వేగిరపడువాడును, మాటలాడుటకు నిదానించువాడును, కోపించుటకు నిదానించువాడునై యుండాలని" 1:19లో యాకోబు ప్రజలకు పిలుపునిచ్చాడు. దేవుని ప్రజల మధ్య కలహములు, వివాదములు మరియు విరోధములు ఉండకూడదని 4:1-3లో యాకోబు నొక్కి చెప్పాడు. 4:11లో అతడు "విరోధము"ను ఖండించాడు. మరియు 5:9లో "ఒకనిమీదనొకడు సణగకుడి" అని యాకోబు ఆజ్ఞాపించాడు. బదులుగా, 5:16 ప్రకారము వారు తమ "పాపములను ఒకనితోనొకడు ఒప్పుకొని... ఒకనికొరకు ఒకడు ప్రార్థనచేయవలెను."

తమకు పరలోక జ్ఞానము ఉన్నదని యాకోబు శ్రోతలలోని విశ్వాసులలో ఎవరైనా చూపదలచిన యెడల, వారు దేవుని ధర్మశాస్త్రము యొక్క ప్రమాణమునకు సమర్పణ కలిగియుండవలసియుండెను. మరియు వారు ఒకరినొకరు ప్రేమించుకొనుట మీద దేవుని ధర్మశాస్త్రము పెట్టిన ప్రాధాన్యతను పూర్తిగా అంగీకరిస్తూ వారు దీనిని చేయవలసియుండెను.

ఆచరణాత్మక జ్ఞానము మీద యాకోబు యొక్క ఉద్ఘాటన శ్రోతల యొక్క అవసరతలోతెలియజేయబడి, మార్గదర్శకములు ఇవ్వబడినవని మనము చూశాము గనుక, అతడు లేవనెత్తిన మూడవ ప్రధానమైన అంశమును ఇప్పుడు చూద్దాము: విశ్వాసము మరియు ఆచరణాత్మక జ్ఞానము మధ్య అనుబంధము.

## విశ్వాసము

క్రైస్తవ్యమునకు కేంద్రమైన విషయము ఏమైనా ఉంది అంటే, అది విశ్వాసము. క్రైస్తవ్యము "మన విశ్వాసము" అయ్యున్నది అని మనము చెబుతాము. క్రీస్తు మన విస్వసమునకు ఆధారమైయున్నాడని మనమంటాము. *సొల ఫిడె* లేక విశ్వాసము ద్వారానే నీతి అను ప్రొటెస్టెంట్ సిద్ధాంతమును మనము ఉద్ఘాటిస్తాడు. మనము నేడు గుర్తించు విశ్వాస ప్రాముఖ్యత క్రొత్త నిబంధనలోని విశ్వాస కేంద్రములో నాటబడియున్నది. మొదటి శతాబ్దపు క్రైస్తవ్యమునకు కూడా విశ్వాసము కేంద్రమైయుండినది. మరియు ఈ కారణము చేత, తన శ్రోతల కొరకు ఆచరణాత్మక జ్ఞానము యొక్క ప్రాముఖ్యతను తెలియపరచుటకు, యాకోబు విశ్వాసమును గూర్చి ప్రస్తావించాడు.

యాకోబు ఆచరణాత్మక జ్ఞానమును మరియు విశ్వాసమును అనుసంధానపరచిన రెండు మార్గములను ప్రస్తావించుటకు మాత్రమే సమయము అనుకూలిస్తుంది. మొదటిగా, విశ్వాసము మరియు క్రియలకు మధ్య ఉన్న అనుబంధమును యాకోబు వివరించాడు; మరియు రెండవదిగా, విశ్వాసము మరియు నీతి మధ్య ఉన్న అనుబంధమును యాకోబు వివరించాడు. ముందుగా అతడు విశ్వాసము మరియు క్రియలను గూర్చి మాట్లాడిన విధానమును చూద్దాము.

### విశ్వాసము మరియు క్రియలు

2:14లో ఒక సూటైన ప్రశ్న అడుగుతూ యాకోబు తన చర్చను ఆరంభించాడు:

> నా సహోదరులారా, క్రియలు లేనప్పుడు ఎవడైనను తనకు విశ్వాసము కలదని చెప్పినయెడల ఏమి ప్రయోజనము? అట్టి విశ్వాసమతని రక్షింపగలదా? (యాకోబు 2:14)



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అవును, యాకోబు ప్రశ్నకు జవాబు, “రక్షింపలేదు.” క్రియలు లేని విశ్వాసము రక్షింపలేదు.

“విశ్వాసము” లేక “నమ్ముట” అను మాటలు గ్రీకు నామవాచకమైన పిస్టిస్ (πίστις) మరియు క్రియాపదమైన పిస్టేయుయో (πιστεύω) నుండి అనువదించబడినవి. ఈ పదముల సమూహము క్రొత్త నిబంధనలో అనేకసార్లు ఉపయోగించబడింది. తెలుగులో “విశ్వాసము” మరియు “నమ్మిక” వలెనె, ఈ పదములు కూడా అనేక వేర్వేరు ఆలోచనలను తెలియజేశాయి.

వీటిలో కొన్ని, క్రొత్త నిబంధనలో కొన్నిసార్లు, విశ్వాసము మరియు నమ్మిక అనునది ఒక విషయము నిజము అని తెలుపుటకు జ్ఞానపూర్వక ఒప్పుకోలును మాత్రమే సూచించాయి. కొన్నిసార్లు, అవి తాత్కాలిక సమర్థనను సూచించాయి. మరికొన్నిసార్లు, వేదాంతవేత్తలు తరచుగా “రక్షించు విశ్వాసము” అని పిలచుదానిని సూచించాయి. రక్షణ మార్గముగా క్రీస్తు మీద హృదయపూర్వక, జీవిత-కాలముండు నమ్మకము మరియు భరోసాను రక్షించు విశ్వాసము అని అంటారు. “విశ్వాసము” మరియు “నమ్ముట” అను పదములకు అనేక అర్థములు ఉన్నాయని యాకోబు గుర్తించాడు. ఈ కారణము చేత, వారు కలిగియుండిన విశ్వాసమును పరీక్షించమని అతడు తన శ్రోతలకు పిలుపునిచ్చాడు. ఉదాహరణకు, 2:19లో యాకోబు తన యూదా-క్రైస్తవ శ్రోతలను ఈ మాటల ద్వారా సవాల్ చేశాడు:

> దేవుడొక్కడే అని నీవు నమ్ముచున్నావు. ఆలాగు నమ్ముట మంచిదే;
> దయ్యములును నమ్మి వణకుచున్నవి (యాకోబు 2:19).

ఒకే దేవుడు ఉన్నాడని తన శ్రోతలు నమ్మినట్లు — పిస్టేయుయో (πιστεύω) అను క్రియా పదము నుండి — యాకోబు తెలిపినప్పుడు అతడు షమ అను దానిని తెలియపరచాడు. ద్వితీ. 6:4లో ఉన్న పురాతన పాత నిబంధన ఒప్పుకోలు ఈ విధంగా చెబుతుంది, “ఇశ్రాయేలూ వినుము. మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా.” యాకోబు ఆలోచన ప్రకారం, తన శ్రోతలు ఏఏ సత్యమునకు జ్ఞానపూర్వకమైన అంగీకారమును ఇచ్చుట మంచిదైయ్యింది. అయితే ఇది ఎంత మంచిదైనను, ఇట్టి విశ్వాసము లేక నమ్మకము మాత్రమే చాలదు ఎందుకంటే “దయ్యములును నమ్ముచున్నవి.” వాస్తవానికి, దానిని గూర్చి ఆలోచించునప్పుడు దయ్యములు భయముతో వణకుచున్నవి. అయితే ఇది వారికి ఎలాంటి మేలు చేయదు. విధేయత లేకుండా కేవలం జ్ఞానముతో అంగీకరించుట రక్షించు విశ్వాసము కాదు. లేక 2:26లో యాకోబు సంగ్రహముగా చెప్పినట్లు:

> ప్రాణములేని శరీరమేలాగు మృతమో ఆలాగే క్రియలు లేని విశ్వాసమును
> మృతము (యాకోబు 2:26).

విశ్వాసము మరియు క్రియలను గూర్చిన ఈ మౌలిక ఆలోచనను మనస్సులో ఉంచుకొని, విశ్వాసము మరియు నీతిని గూర్చి యాకోబు మాట్లాడిన విధానమును కూడా మనము ప్రస్తావించాలి.

## విశ్వాసము మరియు నీతి

దేవుని ఎదుట ఎవరు నీతిమంతులుగా తీర్చబడతారు లేక నీతిమంతులైయున్నారు అను విషయము యాకోబు దినములలోని యూదా బోధకుల మధ్య ఒక వివాదముగా ఉండేది. మరియు మొదటి శతాబ్దపు క్రైస్తవ సంఘములో కూడా ఇది ఒక ముఖ్యమైన సమస్యగా కొనసాగింది. ఎవరు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నీతిమంతులుగా తీర్చబడతారు? ఎవరు నీతిమంతులుగా పరిగణించబడతారు? 2:21-24లో, యాకోబు ఈ ప్రశ్నలకు ఈ విధంగా జవాబు ఇచ్చాడు:

> మన పితరుడైన అబ్రాహాము తన కుమారుడైన ఇస్సాకును బలిపీఠముమీద అర్పించినప్పుడు అతడు క్రియలవలన నీతిమంతుడని తీర్పు పొందలేదా?... మనుష్యుడు విశ్వాసమూలమున మాత్రముకాక క్రియల మూలముననునీతి మంతుడని యెంచబడునని, మీరు దీనివలన గ్రహించితిరి (యాకోబు 2:21-24).

ఇక్కడ యాకోబు *డికాయియు* (δικαιόω) అను గ్రీకు పదమును ఉపయోగించి నీతిమంతునిగా తీర్చబడుటను గూర్చి మాట్లాడాడు, దీని అర్థము "నీతిమంతుడని ప్రకరించుట," "నీతిమంతునిగా తీర్చుట," లేక "విడిపించుట." అబ్రాహాము క్రియల ద్వారా, ముఖ్యముగా ఆదికాండము 22లో దేవునికి తన కుమారుడైన ఇస్సాకును అర్పించు కార్యము ద్వారా నీతిమంతునిగా తీర్చబడ్డాడు లేక విడిపించబడ్డాడు అని అతడు వాదించాడు. దీని ఆధారంగా, ఏ ఒక్కరు కూడా విశ్వాస మూలముగా మాత్రమే నీతిమంతులుగా తీర్చబడరు లేక విడిపించబడరు అని అతడు నిర్ధారించాడు. నీతిమంతులుగా దేవుడు అంగీకరించు ప్రతి ఒక్కరు క్రియల ద్వారా నీతిమంతులుగా తీర్చబడతారు.

ఇది నీతిమంతులుగా తీర్చబడుటను గూర్చి అపొస్తలుడైన పౌలు యొక్క బోధను వ్యతిరేకించినట్లు అనిపిస్తుంది కాబట్టి శతాబ్దములుగా యాకోబు యొక్క కథనము అన్ని విధములైన వివాదములకు కారణమైయ్యింది. 2:24లో, యాకోబు ఇలా సెలవిచ్చాడు:

> మనుష్యుడు విశ్వాసమూలమున మాత్రముకాక క్రియల మూలముననునీతిమంతుడని యెంచబడు[ను] (యాకోబు 2:24).

భిన్నముగా, గలతీ. 2:16లో అపొస్తలుడైన పౌలు ఇలా వ్రాశాడు:

> ధర్మశాస్త్ర సంబంధ క్రియలమూలమున ఏ శరీరియు నీతిమంతుడని తీర్చబడడు గదా (గలతీ. 2:16).

వాస్తవానికి, ఇక్కడ వైరుధ్యము లేదు. బదులుగా, యాకోబు మరియు పౌలు *డికాయ్యో* (δικαιόω) లేక "నీతిమంతులుగా తీర్చబడుట" అను పదమును రెండు భిన్నమైన మార్గములలో ఉపయోగించారు. పౌలు యొక్క పారిభాషిక వేదాంతశాస్త్ర పదజాలములో, అతడు "నీతిమంతులుగా తీర్చబడుట" అను పదమును కేవలం ఒకే విషయము కొరకు పరిమితము చేశాడు. పౌలు ఆలోచన ప్రకారం, "నీతిమంతులుగా తీర్చబడుట" అను పదము క్రీస్తు యొక్క నీతి ఆధారంగా క్రీస్తునందు రక్షింపబడు విశ్వాసముంచు ప్రతి ఒక్కరు పొందుకొను ఆరంభ నీతి ప్రకటనను సూచిస్తుంది.

అయితే యాకోబు నీతిమంతులుగా తీర్చబడుటను గూర్చి మరొక మార్గములో మాట్లాడాడు. యాకోబు *డికాయ్యో* (δικαιόω) అను పదమును "సరియైన వారిగా రుజువు చేయుట" లేక "విడిపించుట" అను అర్థమునిచ్చు విధముగా ఉపయోగించాడు. ఒక వ్యక్తి రక్షింపబడు విశ్వాసమును కనుపరచినప్పుడు క్రీస్తు నీతి మొదటిగా ఆపాదించబడు విషయమును అతడు తిరస్కరించలేదు. అయితే, యాకోబు విషయములో, *డికాయ్యో* అను పదము యేసు క్రీస్తునందు విశ్వాసమును



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఒప్పుకొనిన వ్యక్తికి, అతని లేక ఆమె జీవితములో ఆత్మ కార్యము ద్వారా "సరియైనవానిగా రుజువు చేయబడిన," లేక "విడిపించబడిన" వ్యక్తికి అనువర్తించబడుతుంది. యాకోబు యొక్క ఆలోచన ప్రకారం, ఆత్మ ద్వారా బలపరచబడుట క్రీస్తునందు నమ్మకమైన భక్తికి దారితీస్తుంది. ఒక వ్యక్తి ఏమి చెప్పినప్పటికీ, సత్క్రియల ద్వారా విశ్వాసమును కనుపరచకపోతే, తుదకు వారు విమోచించబడరు. కాబట్టి, తన శ్రోతలకు ఆచరణాత్మక జ్ఞానము యొక్క ప్రాముఖ్యతను తెలియజేయుటకు యాకోబు విశ్వాసము మరియు నీతి మధ్య ఉన్న అనుబంధమును గూర్చి మాట్లాడాడు.

> విశ్వాసము ద్వారా మాత్రమే నీతి అను విషయము మీద పౌలు మరియు యాకోబు మధ్య ఉన్నట్లు అనిపించు వివాదము యాకోబు పత్రికలో ముఖ్యమైన సమస్య అని నేననుకుంటాను. అది కనిపిస్తుంది... పుస్తకములో ఈ విషయము కంటే ఎక్కువ సేపు మరి ఏ విషయము చర్చించబడలేదు. మొట్టమొదటిగా *డికాయ్యో* అను గ్రీకు పదము కొన్నిసార్లు "నీతిమంతులుగా తీర్చబడు కార్యమును" సూచించింది అని నేను చెప్పదలచుకున్నాను, అనగా సరళమైన భాషలో చెబితే, నీతి అనునది వాస్తవానికి ఒక నాణెము యొక్క రెండు వైపులు అయ్యున్నది. ఒక వైపున క్షమాపణ ఉన్నది — దేవుడు మిమ్మును క్షమిస్తాడు. అది భాగాహార వైపుగా ఉన్నది. మరొక వైపున గుణకారము ఉన్నది, అది నీతిని ఆపాదించుట. తరువాత "నీవు నా దృష్టిలో నీతిమంతునిగా ఎంచబడితివి" అను ప్రకటన ఉన్నది. కాబట్టి, విశ్వాసము ద్వారా మనము నీతిమంతులుగా తీర్చబడితిమి, మరియు అది నీతిమంతునిగా తీర్చబడుట అను పదమునకు ఒక ఉపయోగమైయున్నది. మరొక వైపున, నీతిమంతునిగా తీర్చబడుట అను పదమును మనము "విడిపించబడుట" లేక "నీతిగా ఎంచబడుట" అను అర్థమునిచ్చు విధముగా కూడా ఉపయోగించవచ్చు. కాబట్టి పౌలు దీనిని న్యాయసంబంధమైన విధముగా ఉపయోగించుచున్నాడు, మరియు యాకోబు దీనిని క్రియల భావనలో, అనగా నీతిని కనుపరచుట మొదలగు భావనలో ఉపయోగించుచున్నాడు... కాబట్టి, మనము దీనిని క్రోడీకరించినట్లయితే పౌలు నీతిని ఉపయోగించు విధానము విశ్వాసము యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తుంది, మరియు యాకోబు నీతిని ఉపయోగించిన విధానం మారుమనస్సు తరువాత విశ్వాసమును రుజువు చేస్తుంది... కాబట్టి, యాకోబు ఈ ప్రశ్నను అడుగుతున్నాడు "ఎవరు నీతిమంతునిగా పరిగణించబడాలి? నేను దేవుని నమ్ముచున్నాను అని చెప్పువాడా లేక దేవునియందు నమ్మికను మరియు తన ఒప్పుకోలును అనుసరించి జీవించువాడా?" యాకోబు మరియు పౌలు ఇరువురికి, విశ్వాసము అనునది కార్యరూపము దాల్చాలి. మరొకసారి చెప్పమంటారా? విశ్వాసము కార్యరూపము దాల్చాలి. అది ఫలములను ఇవ్వాలి. అది కనిపించాలి. నోటి మాట ద్వారా విశ్వసిస్తే చాలదు. మానసిక విశ్వాసము సరిపోదు. విశ్వాసము కార్యరూపం దాల్చాలి. అది శోధనలను ఎదుర్కొంటుంది, అది దేవుని వాక్యమునకు విధేయత చూపుతుంది, అది కార్యములు చేయువారిని ఉత్పత్తి చేస్తుంది, అది పక్షపాతము

> చూపదు, అది నాలుకను నియంత్రిస్తుంది, అది జ్ఞానముతో వ్యవహరిస్తుంది, అపవాదిని ఎదురించు శక్తిని అది అనుగ్రహిస్తుంది, మరియు అన్నిటి కంటే ముఖ్యముగా అది ప్రభువు యొక్క రాకడ కొరకు ఓపికతో ఎదురుచూస్తుంది. యాకోబు మరియు పౌలు ఇరువురు ఖచ్చితముగా ఇదే విషయమును బోధించారు.
>
> — డా. ల్యారీ జే. వాటర్స్

2:15-17లో యాకోబు ఈ నియమమును అనువర్తించిన విధానమును వినండి:

> సహోదరుడైనను సహోదరియైనను దిగంబరులై ఆ నాటికి భోజనములేక యున్నప్పుడు, మీలో ఎవడైనను శరీరమునకు కావలసినవాటిని ఇయ్యక సమాధానముగా వెళ్లుడి, చలి కాచుకొనుడి, తృప్తిపొందుడని చెప్పినయెడల ఏమి ప్రయోజనము? ఆలాగే విశ్వాసము క్రియలులేనిదైతే అది ఒంటిగా ఉండి మృతమైనదగును (యాకోబు 2:15-17).

యాకోబు ఈ విషయమును ఇంత కంటే ఖండితముగా చెప్పుటను గూర్చి మనము ఊహించుకొనుట కష్టము. దేవుని ధర్మశాస్త్రమునకు ఆచరణాత్మక విధేయత చూపుట ద్వారా, ముఖ్యముగా ఒకరినొకరు ప్రేమించుట ద్వారా అతని శ్రోతలు సంఘములలోని అలజడిని శాతింపజేయాలి. తమ విశ్వాసమును గూర్చి వారు ఎన్ని ప్రగల్భాలు పలికినా, ప్రేమతో కూడిన ఆచరణాత్మక సత్క్రియలను చేయకుండా వారు దేవుని దృష్టిలో నీతిమంతులుగా తీర్చబడలేరు.

## ముగింపు

ఈ పాఠంలో యాకోబు పత్రికలోని రెండు జ్ఞాన మార్గములను మనము చూశాము. వారు కలిగియున్న విశ్లేషణ జ్ఞానము యొక్క అవసరతను ఎత్తి చూపుట ద్వారా, మార్గదర్శకత్వమును అందించుట ద్వారా, విశ్లేషణ జ్ఞానము మరియు విశ్వాసము మధ్య అనుబంధమును స్థాపించుట ద్వారా యాకోబు తన శ్రోతలను విశ్లేషణ జ్ఞానము వైపుకు ఎలా ఆకర్షించాడో చూశాము. మరియు తన శ్రోతలకు వారి యొక్క అవసరతను చూపుట ద్వారా, దేవునికి మరియు ఆయన ప్రజలకు నమ్మకమైన మరియు తగ్గింపుగల పరిచర్య చేస్తూ దేవుని సత్యమును అనువర్తించుటకు వారికి మార్గదర్శకత్వమును ఇచ్చుట ద్వారా ఆచరణాత్మక జ్ఞానమును వెదకమని యాకోబు తన శ్రోతలను సూచించిన విధానమును కూడా మనము చూశాము.

రెండు జ్ఞాన మార్గములను అనుసరించమని యాకోబు మొదటి శతాబ్దపు యూదా క్రైస్తవులకు పిలుపునిచ్చాడు. మరియు ఇదే నేడు మీకు, నాకు కూడా వర్తిస్తుంది. మనకు కూడా విశ్లేషణ మరియు ఆచరణాత్మక జ్ఞానము అవసరమైయున్నది. దేవుని నుండి ఈ వరములను పొందుటకు, యాకోబు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇచ్చిన మరదర్శకములకు మనము కూడా లోబడాలి. మరియు దేవుని పట్ల సంపూర్ణ విశ్వాసము మరియు భక్తి కలిగి మనము దీనిని చేయాలి. మనము భూసంబంధమైన జ్ఞానమును తేలికగా అనుసరించు దినములలో, యాకోబు పత్రికను హృదయపూర్వకముగా స్వీకరించి దేవుని యొద్ద నుండి వచ్చు జ్ఞాన మార్గములను అనుసరించాలి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.